




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 17 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 301 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తా...

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడతాం..
- బిఆర్ఎస్‌కు గ్యారంటీ, వారంటీ, ఎక్స్పైరీ దాటింది..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



➤ మిగతా 3వ పేజిలో..

# నాసిన్ ప్రారంభం

- ప్రారంభించిన మోడీ
- బెంగుళూరుకు సమీపంలోని అనంతలో ఏర్పాటు
- అయోధ్యతో దేశం రామమయంగా మారిందని వ్యాఖ్య
- రాముడు సుపరిపాలనకు ప్రతీక అన్న మోడీ



హైదరాబాద్, జనవరి16 (అక్షరం న్యూస్)

నేషనల్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో 44వ జాతీయ రహదారికి ఆనుకుని 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ శిక్షణ కేంద్రాన్ని రూ.541 కోట్లతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం జగన్, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి ఈ అకాడమీకి గంట సేపట్లో చేరుకునేంత దూరం ఉంటుంది. ఐఏఎస్‌లకు ముస్సోరి, ఐపీఎస్‌లకు హైదరాబాద్ లో శిక్షణ ఇచ్చే తరహాలోనే ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్)కు ఎంపికైన వారికి ఈ నాసిన్ లోనే ట్రైనింగ్ ఇస్తారు. నాసిన్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ నిర్మాణానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి జరుగుతున్న సన్నాహకాల మధ్య, దేశమంతా ఇప్పుడు రామమయం అయిపోయిందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహాత్మా గాంధీ కూడా రామరాజ్యం గురించి మాట్లాడేవారని గుర్తు చేశారు. రామ్‌లల్లా దీక్షకు ముందు 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. రాముడి జీవిత పరిధి, అతని స్ఫూర్తి, విశ్వాసం భక్తి పరిధిని మించినవన్నారు. రాముడు సాంఘిక జీవితంలో సుపరిపాలనకు ఒక ప్రతీక అని, అతను యావత్ దేశానికి గొప్ప ప్రేరణగా మారగలడని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వృథా చేయకుండా పనులు పూర్తి చేస్తారనే నమ్మకం ఉందని, ఖర్చు తక్కువగా ఉంటుందని భగవంతుడు భరత్‌తో చెప్పాడన్నారు. గత కొన్నేళ్లుగా, మా ప్రభుత్వం ఖర్చుపై

➤ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్

- దావోస్ వేదికగా ఏర్పాటుకు సీఎం సమక్షంలో ఒప్పందం
- బయో ఏషియా-2024 సదస్సులో ఫిబ్రవరి 28న ప్రారంభం



హైదరాబాద్, జనవరి16 (అక్షరం న్యూస్)

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. ప్రపంచ ఆర్థిక సదస్సు ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒప్పందం చేసుకున్నారు. బయో ఏషియా-2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్ స్కేప్ సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకోనుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో వరల్డ్ ఎకనామిక్

➤ మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా అబ్యర్థుల ఖరారు

- అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్‌లకు ఛాన్స్
- సమాచారం ఇచ్చి నామినేషన్లకు సిద్ధం కావాలన్న అధిష్టానం





హైదరాబాద్, జనవరి16 ( (అక్షరం న్యూస్)

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్ పేర్లను ఖరారు చేస్తూ వారికి సమాచారం ఇచ్చింది. వీటితో పాటు గవర్నర్ కోటాలో కూడా ఇద్దరి పేర్లను కరారు చేసినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భర్తీ చేయాల్సిన నాలాగు ఎమ్మెల్సీ సీట్లకు అభ్యర్థుల్ని ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది.

➤ మిగతా 2వ పేజిలో..

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల

- రసవత్తరంగా మారిన ఏపీ రాజకీయాలు
- త్వరలో జరగబోయే ఎన్నికల్లో సోదరుడు జగన్ పై ఎలాంటి ఆరోపణలు చేస్తారని ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు



హైదరాబాద్, జనవరి16 (అక్షరం న్యూస్)

త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి ఏపీపునర్విభజన నాటి నుంచి

➤ మిగతా 2వ పేజిలో..

# మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

- అందుకే హాజరు కావడం లేదన్న రాహుల్
- నాగాలాంట్ చేరుకున్న న్యాయయాత్ర



న్యూఢిల్లీ, జనవరి16 ( (అక్షరం న్యూస్)

రామ మందిర శంకుస్థాపన కార్యక్రమాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ సొంత పంక్షన్ లాగా నిర్వహిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది ప్రధాని మోదీ చుట్టూ తిరిగే ఓ రాజకీయ కార్యక్రమం అని తాము భావిస్తున్నామని చెప్పారు. అందువల్లే తాము ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా నాగాలాండ్ లో రాహుల్ పర్యటించారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరుకాకపోవడంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నాగాలాండ్‌కు చేరుకుంది. నాగాలాండ్ రాజధాని కోహిమాలో యాత్ర చేపట్టారు. రామమందిరం ప్రారంభోత్సవంపై ఆయన తొలిసారి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం అని , బీజేపీ-ఆర్ఎస్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

## కత్తులు దూసిన పందెం కోళ్ళు రూ.లక్షల్లో చేతులు మారిన నగదు

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో జోరుగా సాగిన కోడి పందాలు



హైదరాబాద్, జనవరి16 ((అక్షరం న్యూస్)

అధి కారమే అండగా.. కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో భోగి రోజు పెద్ద ఎత్తున కోడి పందేలు ప్రారంభమయ్యాయి.. సోమవారం

➤ మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్ సిఎం కాకపోవడంపై ప్రజలు జీర్ణించుకోవడం లేదు

- పదవులు వస్తాయి..పోతాయి
- ఎంతమంచిగా పనిచేశామన్నదే ముఖ్యం
- సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్



హైదరాబాద్, జనవరి16 ((అక్షరం న్యూస్)

పదవులు వస్తాయి, పోతాయి, పదవిలో ఉన్నప్పుడు ఎంత మంచిగా పనిచేశారన్నదే ముఖ్యమంటూ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి మన రాష్ట్రానికి 82 అవార్డులు వచ్చాయనీ.. అవార్డులు వచ్చినందుకు గర్వపడుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పదవిలో ఉన్నప్పుడు అన్ని విధాలా మంచిగా పనిచేశారు కాబట్టే, ప్రజలు కెసిఆర్ ముఖ్యమంత్రి కాలేదన్నది జీర్ణించుకోలేక పోతున్నారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. స్థానిక బీఆర్ ఎస్ నేతలు,కార్యకర్తలను కలిశారు. సిరిసిల్లలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ సత్కారం

➤ మిగతా 2వ పేజిలో..

# కాంగ్రెస్ కోసం నిబద్ధతతో పనిచేస్తా

**హైదరాబాద్, జనవరి16** (అక్షరం న్యూస్) ఎపి పిసిసి చీఫ్‌గా నియామకం తర్వాత షర్మిల మొదటిసారి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. తనను అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ షర్మిల.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, పునర్నిర్మించడానికి నమ్మకంగా పని చేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ పార్టీ ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ సైనికుడితో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని.. మద్దతు కూడా కోరుతున్నానంటూ పేర్కొన్నారు. గిడుగు రుద్రరాజు సహా.. రాష్ట్రంలోని పార్టీ నాయకుల అనుభవాలు, నైపుణ్యాలతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలనుకుంటున్నాను.. అంటూ వైఎస్ షర్మిల ఎక్స్ లో పేర్కొన్నారు. కాగా.. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా షర్మిల నియామకం వైఎస్సార్సీపీపై జీరో ప్రభావం మాత్రమే చూపగలదంటూ వైసీపీ నేత మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఎందరో ముఖ్యమంత్రుల తమ్ముళ్ళూ, చె÷-లలెల్లు చాలా సార్లు రాజకీయాల్లోకి వచ్చారు.. కానీ ఎవరూ ముఖ్యమంత్రులు కాలేదన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేసే వాళ్ళు ఎవరూలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎవరికైనా ఇవ్వడానికి ఆ పార్టీ సిద్ధంగా ఉందంటూ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. పీపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకం పట్ల మల్లు రవి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. షర్మిలను ఏపీసీసీ అధ్యక్షులుగా నియమించచడం హర్షణీయం.. షర్మిల నియామకం చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మల్లు రవి ప్రకటనలో తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలిగా షర్మిల రాజకీయాలలో రాణించాలని ఆకాంక్షించారు.. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విధంగానే రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందంటూ మల్లు రవి అభిప్రాయపడ్డారు.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల



**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనిపించకుండా పోయింది ప్రధానంగాపోటీ వైసీపీ మరియు టిడిపి మద్దె రాజకీయం సాగుతుంది. తన పదునైన ప్రత్యర్థులపై మాటలతో విమర్శలు గుప్పించే వైయస్ షర్మిలకు కాంగ్రెస్ పగ్గాలు దక్కాయి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పట్టం కట్టారు త్వరలో జరగబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఆమె తన సోదరుడు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై ఎలాంటి ఆరోపణలు చేస్తారనేది ప్రజలలోఆసక్తిగా మారింది వైయస్ షర్మిల కు కాంగ్రెస్ అధిష్టానం ఏపీ సీసీ అధ్యక్షురాలుగా మంగళవారంనియమించింది గతంలో ఏపీ సి సి అధ్యక్షులుగా గిడుగురుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు ఏపీ సీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను మల్లికార్జున కార్గే అధికారికంగా ప్రకటించడంతో గిడుగు రుద్రరాజు తమ పదవికి రాజీనామా చేశారు ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కత్తులు దూసిన పందెం కోళ్ళు

# రూ.లక్షల్లో చేతులు మారిన నగదు



**మొదటిపేజీ తరువాయి..** ప్రారంభమైన కోడి పందాలు మంగళవారం వరకు జోరుగా సాగాయి వీటిలో పాల్గొనడానికి ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ప్రముఖులు తరలివచ్చారు. వైకాపా నేతల కనుసన్నల్లో యథేచ్ఛగా పందేలు సాగుతున్నాయి..

ఉమ్మడి కృష్ణాజిల్లాలో తీర ప్రాంతం, మెట్ట ప్రాంతం అనే తేడా లేకుండా బరులు వెలిశాయి. గుడివాడ, పెనమలూరు, కైకలూరు, గన్నవరం, ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాల్లో పందేలు నిర్వహిస్తున్నారు. పంట పొలాలు, మామిడితోటలను కోండిపందేలకు బరులుగా మలిచారు. రాత్రిపూట సైతం పందేలు నిర్వహించేందుకు వీలుగా జనరేటర్లు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. కోడిపందేలు నిర్వహించకూడదని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ పోలీసుల తనిఖీలు నామమాత్రంగానే జరుగుతున్నాయి..సినిమా సెట్టింగ్‌లను తలపించేలా ఏర్పాట్లు.. చేసుకున్నారు. సంక్రాంతి సంబరాల పేరుతో కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం అంపాపురంలో ఏటా మాదిరిగానే భారీ స్థాయిలో కోడిపందేలు, కోతముక్క, ఇతర జూద శిబిరాలు నిర్వహిస్తున్నారు.

16వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న 25 ఎకరాల ప్రైవేటు స్థలంలో ప్రత్యేకంగా బరులు, వేదికలు ఏర్పాటు చేశారు. మూడురోజుల పాటు జూద శిబిరాలు కొనసాగేలా సకల సౌకర్యాలు కల్పించారు. సీఎం జగన్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, నియోజకవర్గ వైకాపా నాయకుల చిత్రాలతో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మహిళలు, వీవీఐపీల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో వచ్చే జూదరుల కోసం విశాలమైన పార్కింగ్ స్థలాన్ని అందుబాటులోకి తెచ్చారు. సినిమా సెట్టింగ్‌లను తలపించేలా స్వాగత ద్వారాలు, బౌన్సర్లు, సందర్శకులకు పాస్‌లు, ఆటగాళ్లకు టోకెన్లు, చేతి కంకణాల వంటి ఏర్పాట్లతో హంగామా చేశారు. పందేల మొదటి రోజే రూ.లక్షల్లో నగదు చేతులు మారుతోంది. పందేలను తిలకించేందుకు వస్తున్న వాహనదారులతో చెన్నై-కోల్‌కతా హైవేతో పాటు సర్వీసు రోడ్లపై ట్రాఫిక్ రద్దీ నెలకొంది.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 782 పందెం బరుడు ఉన్నట్లు అనదికా రలెక్కలు చెబుతున్నాయి రాత్రి సమయం కూడా లెక్కచేయకుండా రాత్రి 10 గంటలవరకు ఎల్ఈడి లైట్ల వెలుతురుతో పందాలు సాగుతున్నాయి ఇక్కడ సుమారు రూ40 కోట్లకు పైగానే రోజు పద్యాలు సాగుతున్నట్లు సమాచారం పందెం రాయుళ్లు వారి స్థాయిని బట్టి పదివేల నుంచి గ్రూప్ 10 లక్షల వరకు పందాలు కడుతున్నారు కోడిపందాలు చట్టరితే నేరమని హైకోర్టు ఆదేశించిన రాజకీయ నేతలు అండదండలతో పోలీసులు ఏమి చేయలేకపోతున్నారు అనే విమర్శలు లేకపోలేదు సాంప్రదాయ క్రీడలో ఇదొక భాగమని పందెంప్రాయాలు కొట్టి పారేస్తున్నారు.

# నాసిన్ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..** దృష్టి పెట్టిందని తెలిపారు. రామరాజ్యం మన అందరికీ ఆదర్శప్రాయం అన్న మోదీ.. రామరాజ్యం సుపరిపాలన నాలుగు స్తంభాలపై నిలిచిందని తెలిపారు. ఈ నాలుగు స్థంభాలు ఏ మాత్రం నిర్భయంగా తలలు పట్టుకుని నడవగలవు, ఎక్కడ ప్రతి పౌరుడిని సమానంగా చూస్తావో, ఎక్కడ బలహీనులకు రక్షణ ఉంటుందో, అక్కడ మతం అంటే కర్తవ్యం ప్రధానం అన్నారు. అధర్మంగా వచ్చే పదవులు అక్కర్లేదు అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలో రామరాజ్యం నడుస్తోందని తెలిపారు. రాముడి మార్గంలో నడిస్తే దేశం భవిష్యత్తు బాగుటుందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థానంలో భారత వాణిజ్యం విధానానికి మంచి పేరుందన్న మోదీ, ఈజ్ ఆఫ్ డూయింగ్‌కి నాసిన్ లాంటి సంస్థలతో చాలా ప్రయోజనం ఉంటుందన్నారు. మన అధికారులు కూడా రాముడిని ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. జీఎస్టీ రూపంలో దేశానికి కొత్త ఆధునికతను అందించామని ప్రధాని మోదీ అన్నారు. పన్నుల విధానంలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. 7 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చామని, దీని వల్ల దాదాపు రూ.2.5 లక్షల కోట్ల పన్ను ఆదా అయిందన్నారు. నేడు, దేశంలోని పన్ను చెల్లింపుదారు తన పన్ను సక్రమంగా ఉపయోగపడుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పన్ను చెల్లిస్తున్నారన్నారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే ప్రతీ పైసా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. సుపరిపాలన అంటే ఇదేనన్నారు. 2014 వరకు రూ.2లక్షల వరకు పన్ను మినహాయింపు ఉందని, ఇప్పుడు ఆ మినహాయింపుని రూ.6లక్షలకు పెంచామన్నారు. దేశంలో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజల సంఖ్య పెరుగుతోందన్నారు. ఇదిలావుంటే, పాలసముద్రం సమీపంలో 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నాసిన్ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. అత్యంత భద్రత నడుమ కొనసాగే విధంగా నిర్మాణం పూర్తి చేశారు. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇక్కడి నుంచి గంటలో చేరుకునేంత దూరం ఉండటం కలిసొచ్చే అంశం. ఐఏఎస్, ఐపీఎస్‌లకు, ఐఆర్ఎస్‌లకు ఎంపికైనవారికి ఇక్కడ శిక్షణ ఇస్తారు. నాసిన్ పరిసరాల్లో పూర్తిగా సోలార్ సిస్టం కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. శిక్షణలో భాగంగా అవసరమైన విమానాన్ని తీసుకొచ్చారు. అంతేకాదు నాసిన్ కోసం ప్రత్యేక రైల్వేలైన్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సత్యసాయి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా తొలుత భారీ భద్రత మధ్య ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయానికి మోదీ చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణ కుంభాల ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. వీరభద్రేశ్వర స్వామికి ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా అపహరణ ఘట్టాన్ని తోలుబొమ్మల ఆట ద్వారా ప్రదర్శించారు. తోలుబొమ్మలాటను వీక్షించిన నరేంద్ర మోడీ సీత రామస్వామి నామస్మరణ చేస్తూ కూర్చున్నాడు. ఆలయంలో గల వీరభద్ర స్వామి, దుర్గాదేవి, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం, వేలాడే స్తంభం, విరుపన్న రక్త చాయలు, అర్ధాంతంగా ఆగిన కళ్యాణ మండపం, సీత దేవి పాదం, నాట్య మండపంలో రాతి స్తంభాల పై చెక్కిన వివిధ రూపాల దేవతామూర్తుల శిల్పాలను ప్రధానమంత్రి మోడీ వీక్షించారు. భారతదేశంలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో లేపాక్షి దేవాలయం చాలా అద్భుతంగా ఉందని ఇక్కడ ఉన్న చిత్ర ,శిల్పాలు చూడడానికి చూడముచ్చటగా ఉన్నాయని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనపరస్తానని ప్రధానమంత్రి మోడీ పేర్కొన్నారు. ఆలయం వెలుపలికి వచ్చిన అనంతరం ప్రధానమంత్రి మోడీ ప్రజలకు అభివాదం తెలియజేస్తూ పెనుగొండ నియోజకవర్గం పాలసముద్రం గ్రామంలోని నాసిక్ అకాడమీ ప్రారంభించేందుకు బయలుదేరారు.

# మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

**మొదటిపేజీ తరువాయి..** కలిసి చేస్తున్న ఫంక్షన్‌కు తాము అందుకే వెళ్లడం లేదన్నారు రాహుల్. తమకు అన్ని మతాలు సమానమేనని స్పష్టం చేశారు. హిందూ మతపెద్దలు కూడా ఈ కార్యక్రమానికి వెళ్లడం లేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అయోధ్యలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ కార్యక్రమంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లోని కోహిమాలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి సంబంధించి హిందూ మతానికి చెందిన ముఖ్యమైన వ్యక్తులు కూడా ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్నికలకు సంబంధించినదిగా మారింది. అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళకూడదని నిర్ణయించు కున్నారు. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే మా పార్టీ, కూటమి నుంచి వెళ్లాలనుకునే వారు అక్కడికి వెళ్లవచ్చు అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అయోధ్యకు వెళ్లబోనని సైగల ద్వారా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అయోధ్య న్యాయ యాత్ర మార్గంలో లేదు. బీజేపీని ఎదుర్కోవడానికి భారత కూటమి పూర్తిగా సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీ ప్రకటించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అనేది భావజాల ప్రయాణం. భారత కూటమి ఎన్నికల్లో బాగా పోరాడి విజయం సాధిస్తుందన్నారు. న్యాయ యాత్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం, కుల గణన వంటి అనేక సమస్యలను పరిష్కార మార్గంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో భారత కూటమి పొత్తుపై స్పందించిన రాహుల్.. 'మేము బెంగాల్‌లోని మా మిత్రపక్షాలతో చర్చిస్తున్నాము, ప్రస్తుతం సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ఎటువంటి చిక్కు లేదు. అయితే, కొన్ని రాష్ట్రాల్లో సమస్య ఉందని ఆయన అంగీకరించారు. హింస జరిగిన తర్వాత కూడా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్‌కు వెళ్ళకపోవడంపై రాహుల్ తప్పుబట్టారు. నాగాలాండ్‌కు ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదన్నారు. ఇదిలావుంటే, అయోధ్య రామాలయం ప్రారంభమయ్యే జనవవరి 22వ తేదీన రాహుల్ జోడో యాత్ర అసోం చేరుకుంటుంది. గౌహతి లోని శివాలయంలో రాహుల్ ఆ రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. మరోవైపు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బీజేపీని ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలతో సీట్ల పంపకాల చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయన్నారు. కూటమిలోని చిన్న చిన్న సమస్యలు పరిష్కారమవుతాయని, తాము కలసికట్టుగా విజయం సాధిస్తామని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం పోరాడేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌లో ప్రారంభమైన యాత్ర సోమవారం సాయంత్రం నాగాలాండ్‌కు చేరుకుంది. అయోధ్యలో జనవరి 22న రామ మందిర ప్రతిష్ఠాపన జరగనుంది. వేడుకకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పలువురు సినీ రాజకీయ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి.

# కెసిఆర్ సిఎం కాకపోవడంపైప్రజలు జీర్ణించుకోవడం లేదు

**మొదటిపేజీ తరువాయి..** కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్పంచ్ లు చాలా కష్టపడి పని చేసి ఓడిఎఫ్ ప్లస్ గా రాష్ట్రంగా మార్చినందుకు సలాం చేస్తున్నానన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యపై సర్పంచ్‌ల తరుపున ప్రభుత్వంతో మాట్లాడడానికి తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. పవర్‌లూమ్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ సర్కార్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ దళం.. తెలంగాణ గళం.. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గంట్రావుపల్లిలో మాజీ జవాన్, బీఆర్ఎస్ కార్యకర్త మల్లేష్ హత్యను తీవ్రంగా ఖండించారు. అంతేకాదు గత ఆదివారం మల్లేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్‌నేత మల్లు రవి. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను..రాజకీయ హత్యగా చూపే ప్రయత్నం చేస్తున్నారనీ.. ఆరోపించారు. కాగా.. మల్లేష్ హత్య ఘటనపై బీఆర్ఎస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. మొన్న నాగర్ కర్నూల్ జిల్లా.. తాజాగా సిరిసిల్లలో కేటీఆర్ పర్యటనతో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసాను ఇస్తూ.. లోకసభ ఎన్నికలకు క్యాడర్‌ను సంసిద్ధం చేసేలా బీఆర్ఆర్ ప్రణాళికలకు పదనుపెడుతోంది.

# హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్

**మొదటిపేజీ తరువాయి..** ఫోరమ్ వార్షిక సదస్సులో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి టీమ్ చర్చలు జరిపింది. అనంతరం హైదరాబాద్ లో ప్రారంభించడంపై సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలంగాణకు విశిష్ట సహకారం అందించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయని, అందుకే రెండింటి మధ్య అద్భుతమైన సమన్వయం కుదిరిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీవన విధానాలు, జీవన నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తోందన్నారు. ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్వించే ఆలోచనలు ఉన్నాయని.. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హెల్త్ టెక్‌హబ్‌గా తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చటంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుందని పేర్కొన్నారు. హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తుకు నాయకత్వం వహించేందుకు సరిపడేన్ని అవకాశాలెన్నో భారతదేశానికి ఉన్నాయని, అందులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జ్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ శ్యామ్ బిషెన్ అన్నారు. ప్రపంచంలోనే మొదటి ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా ఏర్పాటుతో తెలంగాణ మరింత కీలకంగా మారనుందన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ మధ్య సమన్వయ సహకారం కుదర్చటంతో పాటు ఆరోగ్య సంరక్షణ విభాగంలో ఉద్యోగాల కల్పనకు మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఈ కేంద్రం ప్రారంభమవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రభావాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందజే స్తుందని అని డాక్టర్ శ్యామ్ బిషెన్ హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ నెట్‌వర్క్ అయిదు ఖండాలలో విస్తరించింది. తెలంగాణ సెంటర్.. ప్రపంచంలో 19వది. హెల్త్‌కేర్ మరియు లైఫ్ సైన్సెస్ నేపథ్యంతో ఉన్నమొదటి కేంద్రం హైదరాబాద్లోనే ప్రారంభమవనుంది. ఆసియాలోనే తెలంగాణ ప్రముఖ లైఫ్ సైన్సెస్ హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారు. దీనికి స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ కోసం పాలసీ, పాలనపై నాయకత్వం వహిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇంక్యుబేటర్ల ద్వారా రాబోయే 5 సంవత్సరా లలో 20,000 స్టార్టప్‌లపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో దాదాపు సగం మంది ఉద్యోగులు ఫార్మా, మెడ్‌టెక్ మరియు బయో టెక్నాలజీ రంగాలలో పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అ4ఎఖీ ప్రారంభంతో మరిన్ని ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయి. ఆరోగ్య సంరక్షణలో కొత్త సాంకేతిక విధానాలు అందుబాటులోకి వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా అబ్యర్థుల ఖరారు

**మొదటిపేజీ తరువాయి..**

ఎమ్మెల్యే కోటాలో అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్.. పేర్లను ఖరారు చేయగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ పేర్లను కాంగ్రెస్ ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. గురువారమే నామినేషన్లకు చివరి తేదీ ఉంది. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించి గడువు ముగుస్తుంది. అనేక రకాల ఈక్వేషన్లు, అనేక రకాల వ్యక్తులను పరిగణలోకి తీసుకున్న తర్వాత అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 16 /అక్షరం న్యూస్ :/



తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బోదులబండ నేలకొండపల్లి గ్రామాల్లో కూసుమంచి మండల కేంద్రంలో తిరుమలాయపాలెం మండలం లోని బచ్చోడు పాతర్లపాడు జింకలగూడెం గ్రామాల్లో ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో ఖమ్మం నగరంలో రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 16 / అక్షరం న్యూస్:/

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలను బిఎస్పి జిల్లా నాయకులు బచ్చల కూర బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ ఈ మనువాద పాలకుల నుండి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించే శక్తి మాయావతి మాత్రమే ఉందన్నారు. మాయావతి 68వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలం కేంద్రంలో అలాగే జిల్లా ప్రధాన ఆసుపత్రి మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో రోగులకు అనాధలకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మాయావతి నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయి ఉత్తరప్రదేశ్ లో సర్వజన హితాయా సర్వజన సుఖయా అనే నినాదం తో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచారు అని అన్నారు భూమి లేని నిరుపేద కులాలకు 14 లక్షల ఎకరాలు భూమి పంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు జిల్లా కార్యదర్శ పల్లెపోగు విజయ్ బి. ఉపేందర్ బచ్చలకూరి బాలరాజు సుభాష్ చంద్రబోస్ గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా పుష్పయాగ మహోత్సవం

- సప్తవర్ణాల ఏకాంత సేవలో భద్రకాళి సమేత వీరభద్రుడు
- భారీగా తరలివచ్చిన భక్తులు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):

కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి పుష్పయాగం అత్యంత వైభవోపేతంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు శాస్త్రోక్తంగా పుష్ప యాగాన్ని నిర్వహించారు. స్వామివారి ఆలయం ప్రాకారంలో గల మండపంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ తొమ్మిది రకాల పుష్పాలతో కైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, మల్లె, తులసి, బిల్వం, నూరువరహాలు, రోజా, మొల్లలు, కనకాంబరం పత్రాలతో స్వామి అమ్మవార్లను అర్చించారు. తదుపరి సప్తవర్ణాల ఏకాంత సేవ నిర్వహించారు. పుష్పయాగానికి క్వింటాన్నర పుష్పాలు, పత్రాలను ఉపయోగించారు. వీరభద్ర స్వామి నాగవెల్లి, పుష్పయాగ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు, దేవస్థాన మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న నగదును అందించి నిజాయితీ చాటుకున్న యువకులు

పెద్దపల్లి టౌన్ జనవరి 16 అక్షరం న్యూస్



పెద్దపల్లి పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకున్న మేకల సరిత దొరికిన హ్యాండ్ బ్యాగ్ను పోలీస్ స్టేషన్లో అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు తురుకల మద్దికుంటకి చెందిన యువకులు కలవేణి మహేందర్ ముఖ్యర వేణు హ్యాండ్ బ్యాగ్తో పాటు హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న 27 వేల రూపాయల నగదు రెండు చెక్కులు 20వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ ను పోలీస్ స్టేషన్ లో అందించగా పోగొట్టుకున్న యువతికి అందించారు అనంతరం పోలీసులు యువకులను అభినందించారు.

# అప్పుల రాష్ట్రాన్ని గట్టెక్కిస్తా...

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడతాం..
- బిఆర్ఎస్‌కు గ్యారంటీ, వారంటీ, ఎక్స్పైరీ దాటింది..
- తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడమే ఇందిరమ్మ ప్రజా పాలన లక్ష్యం...



ఖమ్మం/ తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన రాష్ట్రాన్ని గట్టెక్కించి ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమానికి ఆయన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి భట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పక్షాల పార్టీల నాయకులు శాలువాలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. 10 ఏండ్లు పరిపాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అధోగతి పాలు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పని చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిన ఆర్థిక అరాచకంతో అప్పుల ఊబిలోకి నెట్టి వేయబడిన రాష్ట్రాన్ని ప్రగతిశీల భావాలతో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామే తప్పా, వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు.

రాష్ట్రం అప్పుల పాలైనప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలోనే జీతాలు ఇచ్చామన్నారు.

తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమించి సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులు, ఇతను వనరులను రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లి సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే ఆరు గ్యారంటీల హామీల అమలు లక్ష్యమని వివరించారు.

### ఎక్స్పైరీ అయిన బిఆర్ఎస్...

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని విమర్శిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి గ్యారెంటీ, వారంటీ తో పాటు ఎక్స్పైరీ కూడా అయిపోయిందని భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నదని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ ఉంది కాబట్టే ప్రజలు గెలిపించిన విషయాన్ని బిఆర్ఎస్ గ్రహించాలని చురకలు వేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు బిఆర్ఎస్ కోసం, బిఆర్ఎస్ మెప్పు కోసం కాదని, రాష్ట్ర సంపద ప్రజలకు చెందాలని ప్రకటించినట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ, సంస్థ నా కోసమే ఏర్పాటు చేశారని ప్రతి పౌరుడు భావించే విధంగా జవాబుదారిగా పాలన అందిస్తామని వెల్లడించారు. ప్రతి వ్యవస్థ ప్రజల అవసరాలు తీర్చే విధంగా బాధ్యతాయుతంగా సేవలు అందించాలే తప్పా, బాధ్యత రహితంగా వ్యవహరించ కూడదన్నారు. పదేళ్లుగా జావాబుదారి లేకుండా ప్రతి వ్యవస్థను సంస్థను బిఆర్ఎస్ తన స్వార్థం కోసం వాడుకున్నదని, చివరకు కష్టం వస్తే ప్రజలు దరఖాస్తు ఇచ్చే దుస్థితి కూడా లేకుండా చేసిందని మండిపడ్డారు. కేసులు, వేధింపులు, బెదిరింపులతో ప్రజాస్వామ్యాన్ని బంధించిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు నిరసన తెలిపే హక్కును కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరించిందని నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు ఉండాలని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధర్నా చౌక్ ను పునరుద్ధరణ చేశామన్నారు.

ప్రగతి భవన్‌కు ఉన్న ఇనుప కంచె తొలగించి ప్రజా భవన్‌గా మార్చి రాష్ట్ర ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి స్వేచ్ఛను అందించామని వెల్లడించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు ఆశయాలు నిజం చేసే విధంగా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుందన్నారు.

ఎన్నికల అప్పుడే రాజకీయాలు తప్పా.., ఇప్పుడు పాలన, అభివృద్ధి తమకు ముఖ్యమన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం అందరి సమిష్టి బాధ్యత అని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలను రాజకీయాలకు అతీతంగా అందరికీ ఇవ్వడమే ఇందిరమ్మ ప్రజాపాలన లక్ష్యం అని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలను లబ్ధి పొందే విధంగా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మండల అధ్యక్షులు దుర్గారావు, జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలుగా కందుల సంధ్యారాణి??

జ్యోతి నగర్ జనవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.



పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నియమించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. తెలంగాణ జిల్లా అధ్యక్షులు మార్చే అంశంపై గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ వెళ్లి బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో చర్చించనున్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా 2019లో సోమారపు సత్యనారాయణ నియమితుల య్యారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆయనను అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిజామాబాద్ ఎంపీ అరవింద్ బిజెపిలోకి ఆహ్వానించారు ఆయన మేధస్సును గుర్తించి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అయితే బిజెపిలో కొనసాగిన సుమారు సత్యనారాయణ దాదాపు సంవత్సరం తర్వాత బిజెపిలోని అన్ని శ్రేణులు కలిసి రాలేదని మనస్థాపంతో అధ్యక్ష పదవి రాజీనామా చేస్తానని ప్రకటించారు. కానీ అగ్ర నాయకులు సర్ది చెప్పి ఆయనను కొనసాగించారు. అయితే బిజెపి ఆయన పదవీకాలంలో పెద్దగా పుంజుకోలేదు. 2023 రామగుండం శాసనసభ్యుడిగా బిజెపి నుంచి సత్యనారాయణ ను టికెట్ ఇవ్వాలని బిజెపి భావించినప్పటికీ ఆయన బిజెపికి రాజీనామా చేశారు ఆ సమయంలో బిజెపి సీనియర్ నాయకుడు యువకుడు రావుల రాజేందర్ ను నియమించారు ఆ తర్వాత ఆయన కూడా రామగుండం ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ప్రయత్నించారు అయితే టిఆర్ఎస్ నుంచి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి బిజెపిలో చేరింది ఆమెకు టికెట్ ఖరారు చేశారు బిజెపికి గతంలో ఎప్పుడూ లేని విధంగా 13వేల ఓట్లు సాధించి ఆమె అగ్రస్థానంలో నిలిచారు. బిజెపి క్యాడర్ ఆమెకు సరిగ్గా సహకరించలేదని అపవాదు కూడా ఉంది. అయినప్పటికీ గతంలో ఎప్పుడూ లేని విధంగా బిజెపికి అత్యధిక ఓట్లు సాధించి పెట్టింది. 2018లో 1500 ఓట్లు సాధించిన బల్మూరి వనిత కన్నా 2023 లో 13 వేల ఓట్లు సాధించడం బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికల్లో ఎప్పుడు కూడా ఓటమిరుగని నాయకురాలుగా ఉన్న కందుల సంధ్యారాణి పట్ల బిజెపి అగ్రనాయకులు సానుకూల దృక్పథంతో ఉన్నట్టు తెలిసింది. ఈ రెండు నెలల కాలంలోనే ఆమె బిజెపి తీసుకున్న అనేక కార్యక్రమాల్లో చిత్తశుద్ధితో పనిచేయడం పార్టీ అగ్ర నాయకత్వం గమనించినట్టు తెలిసింది ఈ మేరకు పెద్దపల్లి జిల్లాలో ఆమెను అధ్యక్షురాలుగా చేస్తే పార్టీకి అన్ని రకాలుగా లాభదాయకం ఉంటుందని బిజెపి అనుబంధ సంఘ్ పరివార క్షేత్రాలు కూడా భావిస్తున్నట్టు సమాచారం .

## జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు రాకుండాదు ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. ఎమ్మెల్యే.రేవూరి





హనుమకొండ జిల్లా / ఆత్మకూరు మండలం / అక్షరం న్యూస్ :

ఆత్మకూరు మండలంలో గల అగ్రంపహాడ్ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం గీసుకొండ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొని మనుగొండ నుండి నాగయ్య పల్లి మీదుగా మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ రోడ్డును పరిశీలిస్తూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అగ్రంపహాడ్ కు చేరుకున్నాడు. అనంతరం అగ్రంపహాడ్ లోని సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ ఫినిషింగ్ ను పరిశీలించాడు. గద్దెల సమీపంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, రోడ్లు ఇతర మౌలిక వసతులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించాడు.

## వైభవోపేతంగా పుష్పయాగ మహోత్సవం

- సప్తవర్ణాల ఏకాంత సేవలో భద్రకాళి సమేత వీరభద్రుడు
- భారీగా తరలివచ్చిన భక్తులు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):
కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి పుష్పయాగం అత్యంత వైభవోపేతంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు శాస్త్రోక్తంగా పుష్ప యాగాన్ని నిర్వహించారు. స్వామివారి ఆలయం ప్రాకారంలో గల మండపంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కి పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ తొమ్మిది రకాల పుష్పాల తో కైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, మల్లె, తులసి, బిల్వం, నూరువరహాలు, రోజా, మొల్లలు, కనకాంబరం పత్రాలతో స్వామి అమ్మవార్లను అర్చించారు. తదుపరి సప్తవర్ణాల ఏకాంత సేవ నిర్వహించారు. పుష్పయాగానికి క్వింటాన్నర పుష్పాలు, పత్రాలను ఉపయోగించారు. వీరభద్ర స్వామి నాగవెల్లి, పుష్పయాగ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు, దేవస్థాన మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఊరుగొండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా /దామెర మండలం /అక్షరం న్యూస్ : దామర మండలం ఊరుకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సందర్శించాడు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా దేవాలయానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డి ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రోత్సాల మధ్య ఆశీర్వచనలు అందించి పుష్పగుచ్చం అందించే శాలువా కప్పి సత్కరించారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించేలా నరసింహ స్వామివారి ఆశీస్సులు ఉండాలని అన్నాడు.

## హిందువుల ఆచారా సాంప్రదాయాలను అవమాన పరుస్తూ హిందూ మతాన్ని ఇస్టారీతిలో అవహేళన

- ఎన్నికల్లో హిందువుల ఐక్యత ఏమిటో చుపెడుటము...
- BJP కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్



రాజన్న సిరిసిల్ల జిల్లా/ గంభీరావుపేట/ జనవరి 16(అక్షరంన్యూస్)
లిఅయోధ్యలో రాములోరి ఆలయం కొరకు 500 సం,,లుగా ఎంతో మంది ప్రాణ త్యాగాల,పోరాటాల ఫలితంగా అయోధ్య శ్రీ రామ ఆలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం కోసం హిందూ సమాజమంతా ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో వేచి చూస్తుంటే కళ్ళు ఉండి చూడలేని కాంగ్రెస్ కబోదులు రామ మందిర పూజిత అక్షింతలను, ప్రారంభోత్సవాన్ని మరియు %దీజీూ% విమర్శిస్తుందని గంభీరావుపేట్ బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ పేర్కొన్నారు. హిందువులందరూ ఏకమవుతున్నారని %దీజీూ% పై ఆక్రోసాన్ని వెళ్ళగకుతున్నా కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ ఎక్కడ, ఏనాడు హిందువుల కోసం గాని, హిందూ మతం కోసం మాట్లాడని కాంగ్రెస్ నాయకులు హిందువుల ఆచారా సాంప్రదాయాలను అవమాన పరుస్తూ హిందూ మతాన్ని హిస్టారీతిలో అవహేళన చేసి,కవ్వింపు చర్యలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న %వూ% ఎన్నికల్లో హిందువుల ఐక్యత ఏమిటో చూపెడతారని కోడె రమేష్ పేర్కొన్నారులి .

## "ఇంతలో ఎంత మార్పు"...

- స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ను ప్రజలు మర్చిపోతున్నారా
- ఒకప్పుడు హంగు ఆర్భాటాలు..
- ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా పర్యటన..
- ఎమ్మెల్యే వచ్చేది కూడా తెలియడం లేదు



రాజన్నసిరిసిల్ల/స్టాపర్/ జనవరి– 16 (అక్షరం న్యూస్):
సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటన ఉందంటే అధికారుల ముందస్తు చర్యలు, నాయకుల హంగు ఆర్భాటాలు, ప్రతిపక్ష నేతల ముందస్తు అరెస్టులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కనిపించే సంఘటనలు కానీ ఇంతలో ఎంత మార్పు.. యువరాజుగా రాష్ట్రాన్ని పాలిస్తాడని ఆశాభావం వ్యక్తం చేసిన నేతల అత్యుత్సాహం, పార్టీకి సంబంధించిన నాయకుల అవినీతి, అక్రమాల, ఆగడాలు కారణమో తెలియదు కానీ, మంత్రిగా హుందాగా జిల్లాలో పర్యటించే కేటీఆర్... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్లకు ఎప్పుడు వస్తున్నాడో, ఎప్పుడు వెళ్తున్నాడో, ఎవ్వరికి తెలియడం లేదు. కనీసం మీడియాకు కూడా తెలియనీయకుండా నాయకులు జాగ్రత్త పడుతున్నారు. దంపతులకు ఆశీర్వాదాలు, నాయకుల తల్లిదండ్రి మరణిస్తే పరామర్శలు తప్ప ప్రజల సమస్యల కోసం ఇంతవరకు కేటీఆర్ మాట్లాడకపోవడం వెనుక ఆంతర్యమేమిటి.. అసలు ఎమ్మెల్యేగా ఉన్నాడా..అనేది సామాన్యుని ఆలోచన... ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యేగా కార్యక్రమాలలో పాల్గొకపోవడంతో ఇక్కడి రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పబోతున్నాడని మేధావులు విశ్లేషిస్తున్నారు. కేటీఆర్ చరిష్మా తగ్గడానికి, స్థానిక కౌన్సిలర్లు నాయకులు చేసిన అవినీతి దుర్వినియోగం పనుల వల్లే అని అనుకుంటున్నారు.

సెస్ లో అగ్ని ప్రమాదం, నాయకులపై కేసులు, ప్రజల వద్ద కొందరు కౌన్సిలర్లు డబ్బులు దండుకున్నారని ఆరోపణలు వచ్చిన కేటీఆర్ స్పందించకపోవడంతో అతనిపై ఒక వర్గం ప్రజలు గుర్రుగా ఉన్నారని, నాయకులను ఇప్పటివరకు మందలించకపోగా, వచ్చిన ఆరోపణలపై మాట్లాడకపోవడంపై దాదాపు ఓటమి అంచుల్లో చేరుకుని తృటిలో విజయం సాధించాడని ప్రజలు, యువకులు అనుకుంటున్నారు. సిరిసిల్లాను ఎంత అభివృద్ధి చేసినా కూడా గత ఎన్నికల్లో మెజారిటీ తగ్గడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసుకున్న పుణ్యమే అని స్థానికులు చెవులు కొరుక్కుకుంటున్నారు. కేటీఆర్ విజయం సాధించిన ఎక్కడ కూడా పార్టీ విజయం సాధించిన ఛాయలు కనిపించడం లేదు.

కాంగ్రెస్ పార్టీలో పని చేసే కార్యకర్తలకు మాత్రమే చోటు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయం మేరకు ఇక్కడి కాంగ్రెస్ పార్టీలో చేరదామనుకునే బిఆర్ఎస్ నాయకులకు చుక్కెదురైనట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రజల సమస్యల కోసం పనిచేస్తేనే ఓట్లు వేస్తారని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతారని ఈ ఎన్నికలు రుజువు చేశాయి అనేది మాత్రం వాస్తవం...

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలోక్యాన్సర్ పేషెంట్‌కు నిత్యవసర సరుకులు వితరణ...




ఖమ్మం/ వైరా జనవరి 17 (అక్షరంన్యూస్)
వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ తో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు మంగళవారం వితరణ అందజేశారు. వైరా మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొమ్ము నాగేశ్వరరావు గత కొంతకాలంగా పేగుకు వచ్చినటువంటి క్యాన్సర్ కు ఆపరేషన్ చేయించుకుని, చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని లయన్స్ క్లబ్ వైరా సభ్యులు గద్దె నీరజ జన్మదిన రోజున ప్రకటించిన విధంగా మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు నీటి యొక్క వేడిని తెలుసుకునేందుకు ఉపయోగించే ఫ్లాస్క్ ను క్లబ్ సహకారంతో ఆర్థిక సహకారాన్ని అందజేస్తారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు,కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్దె నీరజ, తాటిపూడి ఫీల్డ్ అసిస్టెంట్ సంపసాల మల్లీశ్వరి కృష్ణ మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గురుస్వామి పెనుగొండ రిసీవర్ష సుజాత తదితరులు పాల్గొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జాతరలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

**రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):
కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి, జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి కిషన్ రావు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలమేరకు జాతరలో సౌకర్యాలు ఏర్పాటు చేసామని అన్నారు. గతంలో కంటే ఈ ఏడాది మెరుగైన ఏర్పాట్లు అన్ని శాఖల సమన్వయంతో చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మంచినీరు, బాత్రూమ్లు, మరుగుదొడ్లు లాంటి మౌళిక సదుపాయాలు కల్పించామని అన్నారు.ఉచిత విఐపి పాసులు గతంలో ఇచ్చారని, ఈ ఏడాది విఐపి పాసులకు రూ.200 చేయడం ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా త్వరగా దర్శనం చేసుకునేందుకు వీలుకల్పించినట్లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో జాతర బ్రహ్మోత్సవాలలో పాల్గొంటున్నారని సహకరించిన అందరికి దన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట వరంగల్ ఉప కమిషనర్ శ్రీకాంత్, అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జనగామ జిల్లా /రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 16 :
మండల కేంద్రంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి యాదరాములు అన్నారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రభుత్వ%శీ% రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా మండల కేంద్రంలో డ్రోన్ ద్వారా పురుగుల మందు పిచికారి కార్యక్రమాన్ని సర్పంచ్ తో పాటు పలువురు ప్రారంభించారు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 18 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాల వరకు ఇన్సూరెన్స్ పథకాలు వినియోగించుకోవాలని అదేవిధంగా సుకన్య సమృద్ధి యోజన అప్పుడే పుట్టిన ఆడపిల్ల కోసం నెలకు వెయ్యి రూపాయల చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేసుకుంటే 20వ సంవత్సరం వరకు 12 లక్షల 50 వేల రూపాయలు వస్తాయని అదేవిధంగా కిసాన్ సంబంధించిన సంవత్సరానికి 6000 రూపాయలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్నారని మహిళా సంఘాలకు పావలా వడ్డీతో ఒక సంఘానికి 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నాడని వ్యాపారస్తులకు ముద్ర లోన్ ద్వారా తక్కువ వడ్డీకి వ్యాపారం చేసుకునే వారికి ముద్రలోను ఐదు లక్షల వరకు అందిస్తున్నారని ఉజ్వల గ్యాస్ పథకం కింద మీదింటి మహిళలకు ఉచిత సిలిండర్లు పోయి ఇస్తున్నామని అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద లేని పేదలందరికీ దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇల్లు కట్టించామని 80 కోట్ల మంది పేదవారికి రేషన్ బియ్యం ఉచితంగా అందిస్తున్నామని రైతులకు ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని డ్రోన్ ద్వారా ప్రతి పంటకు మందులు పిచికారి చేయడానికి 4 లక్షల సబ్సిడీతో డ్రోన్ అందిస్తున్నామని పలువురు తెలిపారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి ఏజీబీ బ్యాంకు అధికారులు, ఇంచార్జ్ అనిల్,మరికాల వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్, భారత్ గ్యాస్ ఏజెన్సీ సభ్యులతోపాటు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటిచే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..



ఖమ్మం/తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)
కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి లోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 12మంది లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరూ సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇందిరా**



జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జనవరి 16: క్రీడాకారులు క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా అన్నారు,మండలపరిధిలోని ఆంధ్ర తండాలో రైస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ కబడ్డీ క్రీడా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఇతర క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## కలకోడిమలో అయోధ్య అక్షింతలు పంపిణీ..



ఖమ్మం/తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)

అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలను తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటికి పంపిణీ చేశారు. తొలుత పూజారులు, అర్చకులు గ్రామంలోని స్థానిక సీతాదేవి సమేత కోదండ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులు, పెద్దలు ఇంటింటికి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు పూజారులు అక్షింతలకు ఆశీర్వదించబడాలని ఉద్దేశ్యంతో పూజలు చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, దిరిశాల శేషుబాబు, వడ్డే వెంకటేశ్వరరావు, కొత్తపల్లి పిచ్చయ్య, వడ్డే వెంకటయ్య, దిరిశాల వెంకటయ్య, దిరిశాల పెద్ద నరసింహారావు, పలువురు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి దాసరి పౌండేషన్ సహకారం..



ఖమ్మం/తల్లాడ జనవరి 16 (అక్షరంన్యూస్)

సమాజాభివృద్ధికి దాసరి మెమోరియల్ ఫౌండేషన్ సహకారాన్ని అందిస్తుందని మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎం.రఘునాథబాబు అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య మరియు దాసరి మెమోరియల్ పౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో దిగ్గజ దర్శక నిర్మాతలైన దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు,పద్మ దంపతుల జ్ఞాపకార్థం దాసరి మెమోరియల్ ఫౌండేషన్ ను నెలకొల్పినట్లు వివరించారు. దాసరి నారాయణరావు పద్మ దంపతుల సేవా స్ఫూర్తితో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేదవిద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు.నిరంతరం దాసరి నారాయణరావు పద్మ దంపతుల సామాజిక సేవాభావాన్ని కొనసాగించడమే ఫౌండేషన్ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహరావు,అసిస్టెంట్ డైరెక్టర్ అడపాల వెంకటేశ్వరరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్,సమన్వయకర్త దుగ్గిదేవర అజయ్ కుమార్, సోంపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా దయానంద్‌ని కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు...



ఖమ్మం/ తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం సత్తుపల్లిలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, మారెళ్ళ మల్లికార్జునరావు, పైడిపల్లి రవి, అన్నారుగూడెంలో మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, బస్వాపురం మాజీ సర్పంచ్ షేక్. మైబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్జా మైబు, పగడాల లచ్చిరెడ్డి, పొన్నం కృష్ణయ్య, నరసింహారావు, బండి బాలశౌరి, సూదా నరసింహారావు(పులుసు), రంగంబంజర నర్సింహారావు, కొమ్మూరి వెంకటి, బండి రాజా రావు, నరుకుళ్ళ శ్రీను,తదితరులు ఉన్నారు.

---

- నాటి గురువులకు ఘన సన్మానం..
- 17ఏళ్ల జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు..







ఖమ్మం/తల్లాడ జనవరి 17 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆ పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందరూ కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ, రామారావు, అక్బర్, కాలేశ్వర రావు, రమణలను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడటం సంతోషకరమన్నారు. విద్య ద్వారానే బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. అనంతరం అందరూ కలిసి సంహపక్తి భోజనాలు చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొల్లమందల నాగబాబు (మీసేవ), అప్పారావు, మురళి, సురేష్, నరేష్, కామేశ్వరి, అనూష, నాగమణి, శంకర్, అశోక్, నాగరాజు, బాలకృష్ణ, సురేష్, శైలజ, తిరుపతమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే కోర మీసాల స్వామి వీరభద్రుడు

ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించిన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయప్రాశస్త్యాన్ని మకర సంక్రాంతి పర్వదినాన ఆలయ ఉప ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు భక్తులకు వివరించారు. ఆలయ చరిత్ర గూర్చి వివరిస్తూ.. ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వీరభద్రస్వామి దేవాలయం విలసిల్లుతోందనీ, క్రీ.శ.1600 సంవత్సరంలో కొంత మంది కుమ్మరులు కొండపైకి వంట చెరకు కోసం ఎడ్లబండ్లతో వెళ్లి అక్కడ వంట చెరకు సమకూర్చుకుని సేద తీరిన పిదప ఎడ్లు కనబడకపోవడంతో రాత్రి అక్కడే నిద్రకు ఉపక్రమించారని ఆ రాత్రి వారికి వీరభద్రుడు కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి అక్కడ ఆలయంలో ప్రతిష్ఠిస్తే మీ ఎడ్లు లభిస్తాయని చెప్పి అదృశ్యమైనట్లు ప్రతీతి. స్వామివారి అనుమతి ప్రకారం గుట్ట కింద వీరభద్ర స్వామిని ప్రతిష్ఠించినట్లు, ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థానికులు చెబుతుంటారు. ఆలయం క్రీ.శ.1410లో శ్రీ మల్లికార్జుని పండితుని మనుమడు కేదారి పండితుడు ప్రతిష్ఠించినట్లు చరిత్ర ఆధారంగా తెలుస్తుందని మొగిలిపాలెం రాంబాబు భక్తులకు వివరించారు. కాగా ప్రతి ఏటా జనవరి మాసంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని, స్వామి వారి కళ్యాణం తో మొదలై, అగ్ని గుండాలతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగుస్తాయని వివరించారు. కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి నాగవెల్లి, పుష్ప యాగాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ పూజ ద్వారా వీరభద్ర స్వామి తేజో రూపడై భక్తులను అనుగ్రహిస్తాడని తెలిపారు. నేడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా త్రిశూల స్నానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. త్రిశూల స్నానం ద్వారా శారీరిక రుగ్మతలు తొలగి శరీరం కాంతివంతమై, ఆరోగ్య దయకంగా ఉంటుందని సర్వపాపాలు హరింపబడతాయని తెలిపారు. రేపు అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు శివుని జటాజూటం నుండి వీరభద్రుని ఆవిర్భావం దక్షయజ్ఞానికి ప్రతిరూపం ఈ అగ్నిగుండమని చెప్పారు.అగ్నిగుండాల్లో పాల్గొన్న భక్తులకు ఇతి బాధలు పోయి సంస్కార దోషములు తొలగి మనో వ్యాఖ్యాయ కర్మల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి శ్రీసీతారామ సేవా సమితి అండ

- నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ
- దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి




**జ్యోతి నగర్ జనవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద గుండ్రాతి నిర్మల కుటుంబానికి శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. నాలుగేళ్ళ క్రితం భర్తను కోల్పోయిన నిర్మల ఒకవైపు అనారోగ్య సమస్యలు, మరోవైపు ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు గడవడం కష్టతరమైన పరిస్థితులతో మానసిక ఆందోళనలు ఎదుర్కొంటోంది. అమే కూతురు ధరణీ ప్రభుత్వ కాలేజ్లో డిగ్రీ చదువుతోంది. తినడానికి కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం విషయం తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించారు. మంగళవారం నిర్మలకు రెండు నెలలకు సరిపడా రూ. ఐదు వేల విలువైన నిత్యావసర సరుకులతోపాటు బియ్యం అందించారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ఎవరైనా దాతలు ఆదుకుంటే వారి ఇల్లు గడవటంతోపాటు కూతురు చదువుకు ఆటంకం లేకుండా ఉంటుందని, దాతలు మానవత్వంతో ముందుకు సభ్యులు కోరారు. అండగా నిలిచిన సేవా సమితి సభ్యులకు నిర్మల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ బిల్లా శ్రీదేవి కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముస్త్యాలలో తప్పిన పెను ప్రమాదం

- గడ్డివాముకి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు
- బయందోళనకు గురైన ముస్త్యాల గ్రామస్థులు
- సర్పంచ్ లావణ్య స్పందించిన తీరు అభినందనీయం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 16 అక్షరం న్యూస్ :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో మంగళవారం రాత్రి పెను ప్రమాదం తప్పింది వివరాల్లోకి వెళితే ముస్త్యాల మాజీ సర్పంచ్ నడీపెల్లి కళరానీ రాజేశ్వరరావుల గడ్డి వాముకు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి 8 గంటల సమయంలో నిప్పు పెట్టీ పారిపోయారు.అయితే గడ్డి వాము నివాస గృహాలకు అతి సమీపంలో ఉండటం తో గ్రామస్థులు బయందోళనకు గురైయ్యారు.జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య ఫైర్ స్టేషన్ కి సమచారం అందించగా ఫైర్ సిబ్బంది హుటాహుటిన చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొని రావడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది జరిగిన ప్రమాదం దృష్ట్యా మహిళ సర్పంచ్ స్పందించిన తీరును చూసి గ్రామస్థులు అబినందిచడం జరిగింది.అలాగే ప్రమాదం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ కి సమచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

# యువత క్రీడల్లో రాణించాలి



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 16.

యువత క్రీడల్లో రాణించాలని శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని గూడూరు మండల కేంద్రంలోని లైన్ తండాలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ కబడ్డీ, రంగోలి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలో గెలుపొందిన వారికి బహుమతి మహోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిలు లైన్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామస్తుల ఆహ్వానం మేరకు వచ్చి వారికి బహుమతులు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడా రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, గూడూర్ మండల నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలువాక కుమార్ స్మారకర్థం క్రికెట్ టోర్నమెంట్

- గొల్లవాడ క్రికెట్ టీమ్ ఘన విజయం
- గెలిచిన ప్రైజ్ మనీని నిరుపేదలకు అందజేత



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 16 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన ఎలువాక కుమార్ స్మారకార్థం ఆయన కుమారులు ఎలువాక రాజు, పవన్ లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మైదం వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రికెట్ మ్యాచ్ గ్రామంలోని ఐకెపి సెంటర్ లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన ఐదు జట్లు ఎస్సీ కాలనీ, పోచమ్మ వీధి, గుడివాడ, గొల్లవాడ, నడివీధి జట్లు పోటీపడ్డాయి. హోరాహోరిగా జరిగిన ఈ మ్యాచ్లో గొల్లవాడ, పోచమ్మ వీధి జట్లు ఫైనల్ కు చేరి గొల్లవాడ జట్లు విజయం సాధించి ఏలువాక కుమార్ స్మారక క్రికెట్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు . ఈ టోర్నమెంట్ కు గ్రామ యువకుడు మైదం వెంకటేష్ 3 వేల16 రూపాయల ప్రైస్ మని గెలుపొందిన విజేతలకు అందజేశాడు.

### అనంతరం గెలిచిన జట్టు

గ్రామంలో ఇటీవల కిడ్నీల వ్యాధితో మరణించిన లక్కాకుల శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అలాగే గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ రెహానా బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా.. ఆర్థిక సాయం చేశారు. క్రీడాకారులను గ్రామ ప్రజలు అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ మైదం కుమార్ ఉప సర్పంచ్ ఏలువాక కోటి, మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతిరెడ్డి, క్రీడాకారులు కొమ్ము ఓంకార్, వేపచెట్టు అభిలాష్, అంజిరెడ్డి, మైదం నరేష్, ఎం వినయ్, ఎలువాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబురాలు- మురిసిన తెలుగు లోగిళ్లు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-16(అక్షరం న్యూస్)

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయాయి. ప్రతి ఇంటా సంతోషాల హరివిల్లు వెల్లివిరిసింది. చిన్నా, పెద్దా ఆనందోత్సాహాల మధ్య వేడుకనుజరుపుకున్నారు. సంక్రాంతి పండుగ పర్వదినం కావడంతో ఊరూవాడ తెల్లవారు జామునే తెలుగింటి ఆడప డుచులు వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు.సంక్రాంతి పండుగను తదితర ప్రాంతాల్లో గంగి రెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఉదయం నుండే ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టుకున్నారు. వాకిళ్ల ముందు తీరొక్క రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు చూపరులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోగా.. ప్రముఖు లుసైతం దర్శించుకునిప్రజలకు పండుగశుభాకాంక్షలు తెలిపారు.గాలిపటాలను ఎగరవేశారు..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా పెద్దపల్లి ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ జనవరి 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కొరకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం కృషి చేస్తానని అన్నారు త్వరలోనే జర్నలిస్టులతో సమావే శం నిర్వహించి సమస్యల పరిష్కరిస్తానని విజయరమణరావు హామీ ఇచ్చారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా... శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 16.

నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని గూడూరు మండల కేంద్రంలోని మచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ను శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మచర్ల గ్రామంలో నాకు అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వారికే ఎలాంటి సమస్యలు ఉన్న అన్నివేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ మచ్చర్ల గ్రామానికి అన్నివేళలా ఆదుకుంటామని అలాగే కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## వీరశైవ జంగమ సమాజం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వీరశైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జంగమ సమాజం అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ వీరశైవ జంగమ అర్చకులకు, రాజన్న ఆలయంతో పాటు, శివాలయాల్లో ప్రాతినిత్యం కల్పించాలని, కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని అన్నారు. గణాచారి మఠం సాంబశివుడు మాట్లాడుతూ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. రాష్ట్ర జంగమ సమాజం కోశాధికారి గుంటి మఠం జగదీశ్వర్ మాట్లాడుతూ నిత్యాన్నదాన సత్రానికి సహకరించాలని సభా ముఖంగా ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నా వెన్నంటి ఉండే ఆత్మీయ మిత్రులు వీరేశైవ జంగములని మీకు ప్రభుత్వాపరంగా పూర్తిగా సహకరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంగమ సమాజం జిల్లా కోశాధికారి మఠం మృత్యుంజయం, కార్యవర్గ సభ్యులు రాజమౌళి, సంపత్, పత్రి మల్లేశం, ఎనుగంటి నాగేంద్ర, గొంగళ్ళ మల్లేశం,గొంగళ్ళ నాగరాజు,మహేశ్వర్ సంతోష్, గొంగళ్ళ రాజశేఖర్, నాగరాజు, దేవేందర్,వెన్నెల బాలచందర్, ఎనుగంటి శంకర్, ఎనుగంటి ప్రసాద్, ధూపం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టాక్సీ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది కి ఘనసన్మానం...!



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జనవరి - 16 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ టాక్సీ డ్రైవర్, ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.తాము గత పది సంవత్సరాలుగా యూనియన్ నడుపుకుంటున్నామని కానీ తమ యూనియన్ కు ఎలాంటి స్థలం లేనందున ప్రతినెల జరిగే 15వ తేదీ యూనియన్ సమావేశం చెట్ల కింద కూర్చొని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తాము ఎంతమంది ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న తమకు ఎలాంటి సహాయం అందలేనందున కూర్చొవడానికి స్థలం కల్పించి అందులో షెడ్డు వేసుకోడానికి సాయం చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్, కార్యదర్శి ఎండి వకీల్, ఉపాధ్యక్షులు వి.శ్రీదర్, కోశాధికారి శ్రీనివాస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ్ యాత్ర ద్వారా పలు అంశాలపై కాంగ్రెస్ దృష్టి



మోడెం ఎల్లాగౌడ్ యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ

వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జనవరి 16 అక్షరం న్యూస్/బారత్ జోడో న్యాయ్ యాత్రతో దేశంలోని ప్రాథమిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారిస్తుందని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ గతంలో చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతమైనట్లు గానే భారత్ జూడో న్యాయ్ యాత్ర కూడా విజయవంతం అవుతుందని, రానున్న రోజులలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా సీతారామయ్య జన్మదిన వేడుకలు





## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణి



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య జన్మదినం సందర్భంగా ఆర్జీవన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అన్ని వార్డులలో ఉన్నటువంటి పేషెంట్లు, అటెండర్ లకు ఏఐటియుసి నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు మాట్లాడుతూ నలభై ఏండ్లుగా కార్మిక వర్గం కోసం అంకితమై,ఎర్రజెండా నాయకత్వాన అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక హక్కుల సాధనలో కీలక భూమిక పోషించిన సీతారామయ్యకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో కూడా యూనియన్ అధ్యక్షులుగా విశేష సేవలందించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి కార్యకర్త ఏవీఎస్ ప్రకాష్ రక్తదానం చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటియుసి నాయకులు కే.కనకరాజ్,ఎం.ఎ.గౌస్,బండి మల్లేశ్,తాని రాజబాబు, దాసరి అనిల్,గొడిశల నరేశ్,ఉప్పులేటి తిరుపతి,బిట్టి వెంకటేశ్వర్లు,అటికేటి రాజు,వొన్నాల లక్ష్మి నారాయణ, దాసరి శ్రీనివాస్,మిట్టపల్లి మొగిలి,వొడ్నాల మల్లయ్య, తాళ్ళపెల్లి మల్లయ్య,పడాల కనకరాజు,తాళ్ళపెల్లి శ్రీనివాస్,కాంపెల్లి జగదీశ్,వినయ్,ఆఫీసు కార్యదర్శి టి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దావోస్‌లో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

### పలువురు ప్రముఖులతో సిఎం రేవంత్ చర్చలు




హైదరాబాద్,జనవరి16((అక్షరం న్యూస్):

ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో చేపట్టిన క్యాంపెయిన్‌ను ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా ప్రారంభించింది. సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. అధికారులు కూడా పర్యటనలో భాగమయ్యారు. అంతా కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. దావోస్ చేరుకున్న వెంటనే రేవంత్ బృందం ఇథియోఫియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమెక్ హసెంటోతో సమావేసమైంది. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్ ఆయనతో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్రెసిడెంట్ బోర్గ్‌బ్రెండేతో కూడా సమావేశమయ్యారు. ఇతర ప్రముఖులతో కూడా భేటీ అయ్యారు. తెలంగాణ ఏర్పడిన కొత్త ప్రభుత్వ ఆలోచనలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో చేపట్టబోయే కార్యక్రమాలు వివరించారు. స్విట్జర్లాండ్‌లోని జూరిచ్ విమానాశ్రయంలోనే ప్రవాసీ తెలంగాణ ప్రముఖులతో రేవంత్ టీం చర్చలు జరిపింది. సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ద్వారా ప్రజలందరి పురోగతి కోసం నవ తెలంగాణ నిర్మాణంలో భాగమయ్యేందుకు వారంతా మొగ్గు చూపారని సిఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఉన్న వనరులు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించనున్నారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగానే ఈ టూర్ ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. దావోస్‌లో మూడు రోజుల పాటు 54వ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు జరగనుంది. దావోస్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారు. పారిశ్రామిక పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగుతోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బ్రెండి బోర్గ్, ఇథియోఫియా డిప్యూటీ పీఎం మేకొనెన్‌తో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, నైపుణ్యం పెంచే అంశాలపై మాట్లాడారు. దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రోత్సహ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, అజిత్ రెడ్డి ఉన్నారు.

వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి బృందం చర్చించి, ఒప్పందాలపై సంతకాలు చేయనుంది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరుతుంది. నొవర్తిస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజెనిక్, గూగుల్, ఉబెర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు. మన దేశానికి చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ, గోద్రెజ్, ఎయిర్ టెల్, బజాజ్, సీఐఐ; నాస్కం వ్యాపార ప్రతినిధులతో ఈ రోజు, రేపు సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారు. వైద్యారోగ్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రజల హెల్త్ డేటా రూపొందించే అంశంపై చర్చ జరగనుంది. ఈ చర్చా గోష్టిలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు యురోపియన్ కమిషన్ ఆరోగ్య ఆహార కమిషనర్, జెనీవా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్ ఫర్ హెల్త్ అధినేత, ఆక్సియోస్ చీఫ్ ఎడిటర్, రువాండ ఐటీ మంత్రి, మయో క్లినిక్ సీఈవో, టకేడా ఫార్మా కంపెనీ సీఈవో పాల్గొంటారు.

# యదేచ్ఛగా కోడి పందాలు..కత్తులు దూసిన కోళ్లు

విజయవాడ,జనవరి16(((అక్షరం న్యూస్)

సంక్రాంతి వేళ ఎపిలోని కోస్తా జిల్లాల్లో కోళ్ల పందేలు యథేచ్ఛగా జరిగాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో తారాస్థాయిలో సాగాయి. గత ఏడాది కోడి పందేలు, గుండాటలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ సంవత్సరం పర్మిషన్ ఇవ్వడంతో పందెంరాయుళ్లు ఆనందంతో పొంగిపోయారు. కారు రాజా కారు అంటూ కోట్ల రూపాయల పందేలు కాశారు. కోనసీమ జిల్లా అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లో కోడిపందేల బరులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక కోడి పందేల ముసుగులో గుండాటలు కూడా జోరుగా జరుగుతున్నాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 250 చోట్ల కోడి పందేలు జరిగాయని అంటున్నారు. భారీగా నగదు చేతులు మారింది.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోళ్ల పందేలు జోరుగా సాగుతున్నాయి. చీకటి పడ్డా కోళ్ల పందేలు సాగుతున్నాయి. పందెం రాయుళ్లు తగ్గేదే లా అంటూ పందేలు కాస్తున్నారు. ఇక ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో పెరూ కోళ్లు, క్రాస్ బ్రీడ్ కోళ్లతో పందేలు వేస్తున్నారు పందెం రాయుళ్లు. పెరూ కోళ్లతో లోకల్ కోళ్లు చూసుకుందాం రా అంటూ కయ్యానికి కాలు దువ్వాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం గెద్దనపల్లిలో కార్పొరేట్ స్థాయిలో కోడిపందాలు జరుగుతున్నాయి. పోలీస్ ఆంక్షలు బేఖాతర్ అయ్యాయి. గోదావరి జిల్లాల్లో కోడి పందేల జాతర నెక్స్ట్ లెవెల్‌కు చేరింది. మనల్నెవడ్రా ఆపేది.. అంటూ కత్తులు కట్టుకుని కాలుదువ్వుతున్నాయి పందెం కోళ్లు. దెందులూరు, ఆచంట, పాలకొల్లు, నర్సాపురం, జంగారెడ్డి గూడెం.. ఇలా అనేక చోట్ల బరులు సిద్ధ చేసి తగ్గేదే లే అంటున్నారు. కొన్నిచోట్ల ప్రజా ప్రతినిధులే తొలి పందేన్ని ప్రారంభించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ గుండాట ఆడారు. మలికిపురంలో కోడిపందాలు, గుండాటలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక స్థానికులతో కలిసి గుండాటలో సరదాగా తనూ ఒక చెయ్యేశారు. జూదం ఆడి.. కొంత డబ్బు కూడా పోగొట్టుకున్నారు. ఇక కోడి పందేలకు దీటుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుండాటల కూడా కొనసాగుతున్నాయి. చాలా చోట్ల జరుగుతున్న ఈ గుండాటల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. పోలీసుల ఆంక్షల్ని నిర్వాహకులు ఏమాత్రం లెక్కచేయడం లేదు. ఇక అమలాపురంలో డింకీ పందేలు వేస్తూ జనం ఎంజాయ్ చేశారు.



# అమెరికా అధ్యక్ష రేసులో ఆసక్తి

- **పోటీ నుంచి తప్పకున్న వివేక్ రామస్వామి**
- **అమోవా నుంచే ట్రంప్‌కు లైన్ క్లియర్**

వాషింగ్టన్,జనవరి16అక్షరం న్యూస్)

అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి వైదొలిగారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మద్ధతు ప్రకటించారు. 2024 అమెరికా అధ్యక్ష ప్రాథమిక ఎన్నికల్లో భాగంగా అయోవా రాష్ట్రం నుంచి ప్రెసిడెన్షియల్ నామినేషన్ కోసం రిపబ్లికన్ పార్టీ నిర్వహించిన ఎన్నికల పక్రియలో పేలవ రీతిలో వెనుకబడడంతో రామస్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2023లో ఆయన అధ్యక్ష ఎన్నికల రేసులోకి దూసుకొచ్చి హాట్ టాపిక్‌గా మారారు. ఇమ్మిగ్రేషన్, 'అమెరికా ఫస్ట్' నినాదాలతో ఆయన ఆకర్షించారు. తన బలమైన అభిప్రాయాలతో మొదట్లో చాలామందిని ఆకట్టుకున్నారు. ప్రెసిడెన్షియల్ రేసులో రిపబ్లికన్ ఓటర్లలో దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే రామస్వామి ప్రచార వ్యూహం, విధానాలు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదాలకు దగ్గరగా ఉండడం మైనస్ అయ్యింది. దానికి తోడు రామస్వామిపై ట్రంప్ బహిరంగంగానే విరుచుకుపడుతూ వచ్చారు. ఒహియో స్థానికుడైన వివేక్ రామస్వామి కేరళ నుంచి అమెరికాకు వలస వెళ్లిన తల్లిదండ్రులకు జన్మించాడు. అధ్యక్ష ఎన్నికల రేసులో నిలిచి ప్రధాన పోటీదారుల్లో ఒకరిగా నిలిచిన విషయం తెలిసిందే.వివేక్ రామస్వామి దారుణంగా విఫలమైన అయోవా రాష్ట్రం రిపబ్లికన్ కాకస్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ నామినేషన్ పక్రియలో ఆయన తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నారు. అయోవా ఓటింగ్‌ను బట్టి చూస్తే రామస్వామికి అంత సానుకూలత లేదని స్పష్టమవుతోంది. రామస్వామిని డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా వ్యతిరేకించారు. 'మోసం' అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయించారు. దీంతో భారతీయ-అమెరికన్ అయిన వివేక్ రామస్వామికి ఆదరణ తగ్గిపోయింది. అయోవాలో రామస్వామికి 7.7 శాతం ఓట్లు రావడంతో ఆయన నాలుగవ స్థానంలో నిలిచారు. ప్రైమరీలో కీలకమైన అయోవా కాకసన్ ఎన్నికల్లో ట్రంప్ మెజారిటీ ఓట్లు సాధించారు. ఐరాస మాజీ రాయబారి నిక్కీ హేలీ, ఎ÷-లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్‌లను వెనక్కి నెట్టి ట్రంప్ ముందు వరుసలో దూసుకుపోయారు. దీంతో రెండో స్థానం కోసం రాన్ డిశాంటిస్, నిక్కీ హేలీ మధ్య పోటీ నెలకొంది. ఇదే ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. దీంతో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకునేందుకు కొన్ని నెలల పాటు ప్రైమరీ ఎన్నికలు జరగనున్నాయి. అయోవాలో రిగిన పోలింగ్.. రిపబ్లికన్ అభ్యర్థిని ఎన్నుకునే పక్రియలో మొదటిది. అక్కడ ప్రస్తుతం విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ ప్రజలు పెద్ద ఎత్తున ప్రజలు ఎన్నికల పక్రియలో పాల్గొనడం విశేషం. 1600 పోలింగ్ కేంద్రాల్లో జనం ఉత్సాహంగా ఓటింగ్ పక్రియలో పాల్గొన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఇక ట్రంప్ అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతుండటం వరుసగా ఇది మూడోసారి. 2016లో ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2020లో డెమోక్రటిక్ నేత జో బైడెన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగారు. అయితే, ఈ సారి ట్రంప్‌కు ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. ఇటీవలే ట్రంప్‌పై రెండు రాష్ట్రాలు వేటు కూడా వేశాయి. ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కొలరాడో, మైన్ రాష్ట్రాలు ఆయనను నిషేధించాయి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి...

### ఎస్బిఐ మేనేజర్ ఆంజనేయులు



కరీంనగర్/సైదాపూర్,జనవరి16(అక్షరం న్యూస్):కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని ఎస్బిఐ మేనేజర్ ఆంజనేయులు అన్నారు.మంగళవారం ఎక్లాస్పూర్,సోమారం గ్రామాల్లో జరిగిన భారత్ వికాసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం లో అన్నారు,జేజేబివై,ఎస్బివై ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సుకన్య సమృద్ధి యోజన పథకం,ఉజ్వల గ్యాస్ పథకం,పిఎంఎఫ్ఈ,రైతులు ఫసల్ బీమా యోజన,తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,సంబంధిత అధికారులు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎల్ఈడి స్క్రీన్ పై గ్రామస్థులకు చూపించారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొత్త రాజిరెడ్డి,సుశీల తిరుపతి,రాములు,యంపిటిసి కూనమల్ల విజయ,ఎంపిఓ సురేందర్ ,డాక్టర్ భాగ్యలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి హైమ,సిసి రమేశ్,పర్శరాములు,సూపర్ వైజర్ సమ్మయ్య,ఏఈఓ రంజిత్,వివోఎలు యాదలక్ష్మి, హేమలత,సరిత,అంగన్వాడి టీచర్లు ప్రమీల,అరుణాదేవి,రాసులు లక్ష్మీ,స్వరూప, కారోబార్ శ్రీనివాస్,జితేందర్ రెడ్డి,సురేష్,ఆరోగ్య మిత్ర శ్రీనివాస్ రెడ్డి,విఓ అధ్యక్షులు,పంచాయితీ సిబ్బంది,భారత్ వికాసిత్ సంకల్ప యాత్ర టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మధురలో శ్రీకృష్ణజన్మస్థానం కేసు

### సర్వే ఆదేశాలపై సుప్రీం స్టే విధింపు

న్యూఢిల్లీ,జనవరి16((అక్షరం న్యూస్): ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఉన్న షాహి ఈద్గా మసీదులో సర్వే చేపట్టేందుకు సుప్రీంకోర్టు అనుమతి నిరాకరించింది. సర్వే కోసం కమిషనర్‌ను నియమించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం స్టే ఇచ్చింది. శ్రీకృష్ణుడి జన్మస్థలంలో మసీదును నిర్మించినట్లు కొందరు పిటీషనర్లు కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. లక్నోకు చెందిన అడ్వకేట్ రంజనా అగ్నిహోత్రి 2020లో ఆ కేసును దాఖలు చేశారు. 13.37 ఎకరాల వివాదాస్పద స్థలంలో మసీదును నిర్మించినట్లు ఆరోపించారు. అక్కడే కత్రా కేశవ్ దేవ్ ఆలయం ఉన్నది. ఈ స్థలంలోనే కృష్ణుడు జన్మించిన చెరశాల ఉన్నట్లు పిటీషన్‌లో వాదించారు. ఈద్గాలో సర్వే చేపట్టాలని హిందువులు వేసిన పిటీషన్‌ను ముస్లింలు వ్యతిరేకించారు. శ్రీకృష్ణ జన్మభూమి అంశంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. మధురా షాహీ ఈద్గా మసీదులో సర్వేకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు పిటిషన్లు వేశారు. ఆర్కియాలజీ నిపుణులతో సర్వే జరపాలని సుప్రీం తీర్పు వెల్లడించింది. మధురలో దాదాపు 13.37 ఎకరాల భూమిలో ఉన్న శ్రీకృష్ణ ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబు షాహీ ఈద్గా మసీదును నిర్మించాడని గతంలో హిందూ తరఫున పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ స్థలాన్ని శ్రీ కృష్ణ విరాజ్‌మాన్‌కు చెందినదిగా ప్రకటించాలని హిందూ సంస్థలు కోరాయి. మరోవైపు మసీదు ప్రాంతాన్ని కూల్చివేయవద్దని పిటిషన్లు దాఖలయ్యాయి. షాహీ ఈద్గా మసీదు లోపలి భాగంలో హిందూ దేవాలయాల చిహ్నాలు ఉన్నాయని హిందూ సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. శ్రీకృష్ణుడు జన్మించినప్రదేశంలో మసీదును నిర్మించారని హిందూ సంస్థలు వాదిస్తున్నాయి. దీనిపై సర్వే చేపట్టాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే.

# 39 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసలుబాటు



విజయవాడ,జనవరి16అక్షరం న్యూస్)

సంక్రాంతి పండుగ వేళ ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడింది. హైకోర్టులో ఉద్యోగాల భర్తికి ఏపీ సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెస్‌లో భాగంగా జూనియర్ డివిజన్ బెంచ్‌కు సంబంధించిన 39 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి అసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 31 నుంచి ఆ÷-లనైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇందులో 32 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ప్రాతిపదికన భర్తీ చేయగా.. మిగిలిన 7 పోస్టులను ట్రాన్స్‌ఫర్ పద్దతిలో నియామకాలు జరుగుతాయి. ఇక అర్హతల విషయానికొస్తే.. లా విద్యలో డిగ్రీ పట్టా పొంది ఉండాలి. వయసు 35 ఏళ్లకు మించకూడదు. రిజర్వేషన్ క్యాటగిరీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ల మినహాయింపు ఉంటుంది. అలాగే దివ్యాంగులకు వయోపరిమితిలో పదేళ్ల మినహాయింపు ఉంటుంది. అప్లికేషన్ పూర్తిగా ఆన్‌లైన్లో మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. జనరల్ క్యాటగిరీ అభ్యర్థులు దరఖాస్తుకు రూ. 1500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అదే రిజర్వేషన్ క్యాటగిరీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు రూ. 750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తుకు గడువు జనవరి 31 నుంచి మార్చి 1 వరకూ ఉంటుంది. ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి ఎంపిక పక్రియ స్క్రీనింగ్ టెస్ట్, రాత పరీక్ష, వైవా, వాయిస్ టెస్ట్ ఇలా వివిధ దశల్లో నిర్వహిస్తారు. వీటన్నింటిలో మంచి ప్రతిభ కనబరిచిన వారితో తుది జాబితాను విడుదల చేసి నియమిస్తారు. కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష ఏప్రిల్ 13న ఉంటుంది. స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి మూడు పేపర్ల రాత పరీక్ష ఉంటుంది. ప్రతి పేపర్‌కు వంద మార్కులు చొప్పున ప్రశ్నా పత్రం రూపొందిస్తారు. ఒక్కొక్క పేపర్ రాయడానికి 3 గంటల సమయం ఉంటుంది. పరీక్ష కేంద్రాలు గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖలో ఉంటాయి.ఈ పరీక్షలకు సంబంధించిన అభ్యంతరాలను ఏప్రిల్ 18 న స్వీకరిస్తారు.

# మాతృదేవతలకు మచ్చ తేకు

## మానవత్వం మంట గలుపకు...

కరీంనగర్/సైదాపూర్,జనవరి16(అక్షరం న్యూస్):

మీ కోసం నిద్రాహారాలు దూరం ఐతరు ఐనా మీ క్షేమమే ముఖ్యం అనుకుంటరు మాతృదేవతలు.

మీ కోసం ఎన్నో పస్తులు ఉంటరు ఐనా మీ ఆనందమే లక్ష్యం అనుకుంటరు మాతృదేవతలు.

మీ కోసం శానా కష్టపడ్తరు ఐనా మీ మంచే కోరుకుంటరు మాతృదేవతలు.

మీ కోసం కన్నీళ్లు దాసుకుంటరు ఐనా మీ మేలు కోరుకుంటరు మాతృదేవతలు.

మీ కోసం పాత బట్టలైన కడ్తరు ఐనా మీ బాగు కోరుకుంటరు మాతృదేవతలు.

మీ కోసం పాత చెప్పులైన తొడుగుతరు ఐనా మీ సంక్షేమం తలుసుకుంటరు మాతృదేవతలు.

మిమ్మల్ని విడువకుండ ఉండలేరు ఐనా మీ భవిష్యత్తు కోసం తపన పడ్తరు మాతృదేవతలు.

మీరు సమాజ మార్గ దర్శకులు కావాలని కోరుకుంటరు మాతృదేవతలు.

మీరు సమాజ దిశా నిర్దేశకులు కావాలని తపిస్తరు మాతృదేవతలు.



ఇవి మట్టుకు మాత్రమే కొన్ని
ఇంకా తెలియనివి ఎన్నో ఎన్నెన్నో.
మీరు ఎదిగితే వాళ్ళు పడ్డ కష్టం మర్సిపోతరు ముర్సిపోతరు
లేకుంటే కుమిలిపోతరు.
మాతృదేవతలకు మచ్చ తేకు
మానవత్వం మంట గలుపకు.

**అనపురం రమేశ్ ఎంఏ 16.01.2024 మంగళవారం..**

# చంద్రబాబు బెయిల్ మీద ఉన్న దొంగ

- **ఇక్కడ తప్పించుకున్నా..ప్రజాకోర్టులో శిక్ష తప్పదు**
- **పచ్చమీడియా తప్పడు ప్రచారాలు చేస్తోంది**
- **రాష్ట్రంలో లేని పార్టీకి ఎవరు అధ్యక్షులైతే ఏమిటి**
- **కాంగ్రెస్‌కు ఓట్లేసే జనం కూడా లేరు**
- **మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఘాటు వ్యాఖ్యలు**

విశాఖపట్నం,జనవరి16(అక్షరం న్యూస్):

చంద్రబాబు బెయిల్ మీద ఉన్న దొంగ అని మంత్రి గుడివాడ అమర్నాథ్ విరుచుకు పడ్డారు. ప్రజాక్షేత్రంలో చంద్రబాబు శిక్ష పడక తప్పదన్నారు. పలు కేసుల్లో బెయిల్ మీద బయట తిరుగుతున్న దొంగ చంద్రబాబు అని ఘాటు విమర్శలు చేశారు. కాగా, స్కిల్ స్కాం కేసులో సుప్రీంకోర్టు తీర్పులపై అమర్నాథ్ స్పందించారు. చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఎలాంటి ఊరట లభించలేదన్నారు. 17 ఏపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వేరు వేరు అభిప్రాయాలను వ్యక్తం చేశారని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రొసీజర్ ఫాలో కాలేదని క్వాష్ చేయమని మాత్రమే కోరారన్నారు. ఈరోజు తీర్పు వల్ల చంద్రబాబు నిజాయితీపరుడని, దొంగతనం చేయలేదని ఎక్కడా న్యాయస్థానం చెప్పలేదన్నారు. చంద్రబాబు తరపున న్యాయవాదులు గాని, వ్యక్తులు గాని తాము తప్పు చేయలేదని ఇప్పటి వరకు ఎక్కడ మాట్లాడడం లేదన్నారు. చంద్రబాబు న్యాయస్థానం ముందు నిలబడి తప్పు చేయలేదని చెప్పవచ్చు కదా అని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు బోనులో దొంగలా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తప్పుదోవ పట్టించేలా ఎల్లో మీడియా ప్రచారం చేస్తోందన్నారు. కోర్టులో చంద్రబాబుకు ఏ రకమైన రిలీఫ్ దొరకలేదు.

ఓటుకు నోటు కేసులో దొరికిపోయినప్పుడు సెక్షన్ 8 అన్నాడు. నేడు 17ఏ అంటున్నాడు..కానీ తప్పు చేశాడా లేదా అన్నది మాత్రం చెప్పడం లేదు. చంద్రబాబు చేసిన తప్పులను ప్రజలు కూడా గమనిస్తున్నారు. ప్రజాకోర్టులో మరొకసారి శిక్ష పడే రోజు త్వరలోనే ఉంది. కొన్ని చానళ్లు గొప్ప విజయం సాధించాం.. చంద్రబాబుకు ఏదో ఊరట కలిగిందంటున్నారు. ఆయన సుప్రీం కోర్టులో వేసిన కేసులో ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. దీన్ని చూస్తే 2019లో చంద్రబాబుకు వచ్చిన 23 సీట్లను గొప్ప విజయంగా చూపిస్తే ఏ రకంగా ఉంటుందో నేడు అదే విధంగా కనిపిస్తోంది. అసలు జరిగిన కేసేంటి.. వాదనలేంటి? ఇచ్చిన తీర్పు చూసిన తర్వాత నాకు తెలిసి చంద్రబాబుకు ఏ రకమైన రిలీఫ్ కలగలేదని తెలియదాని అని ప్రశ్నించారు.వాస్తవానికి ముందుగా గమనించాల్సింది ఏంటంటే 17ఏ వర్తిస్తుందా లేదా అనేది అది ఒక ప్రొసీజరల్ సెక్షన్ మాత్రమే. 2018లో అమల్లోకి వచ్చిన ఈ సెక్షన్ ఈ కేసుకు వర్తించదు.. స్కిల్ స్కాం అనేది 2015 ప్రాంతంలోనే జరిగింది. ఈ క్రమంలో చంద్రబాబు, వారి పార్టీ వారు, వారి లాయర్లు ఎక్కడా బాబు తప్పుచేయలేదు అనడం లేదు. రూ. 370 కోట్ల ప్రజా ధనాన్ని నేను దోచుకోలేదని ఎక్కడా వారి వాదనల్లో లేదు. గవర్నర్ అనుమతి లేదనో, స్పీకర్ చెప్పలేదనో 17ఏ ని చూపించి క్వాష్ చేయండని కోరారు. ఇద్దరు జడ్జిలు రిమాండ్ ప్రక్రియలో లోపం లేదనే ఏకాభిప్రాయాన్ని చెప్పారు.. ఈ రోజు ఇచ్చిన తీర్పులో జడ్జిలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే ఇద్దరూ కామన్‌గా రిమాండ్ తీసుకోవడంలో అంతా పద్ధతి ప్రకారమే జరిగిందని చెప్పారు. గతంలో కూడా ఓటుకు నోటు కేసులో దొరికిపోయినప్పుడు కూడా ఇదే రకమైన వాదనలు చేశారు. సెక్షన్ 8 అమల్లో ఉంది.. మీకూ పోలీసులున్నారు.. మాకూ ఉన్నారు.. మీకూ ఏసీబీ ఉంది మాకూ ఉంది అంటూ మాట్లాడారని మంత్రి గుర్తు చేశారు. ఇలాంటి వితండ వాదం చేసి తప్పించుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. గతంలో సెక్షన్ 17ఏ అనేది వర్తించదని దాదాపు 6 కోర్టులు చెప్పాయి. అంత క్లియర్‌గా ఉంటే.. దానికి అనుగుణంగా విచారణ సంస్థలు ఫైట్ చేస్తున్నాయి. ఈ రోజు వచ్చిన తీర్పు చూసిన తర్వాత చంద్రబాబు బోనులో నిలబడి న్యాయస్థానం, విచారణ సంస్థల ముందు దొంగలా నిలబడి సమాధానం చెప్పాల్సి ఉంది. 52 రోజులు జైలు శిక్ష అనుభవించి, ఆరోగ్య కారణాలు చెప్పి బెయిల్‌పై ఉన్న ఒక దొంగే తప్ప నిజాయితీపరుడు, అమాయక చక్రవర్తి అని న్యాయస్థానాలు చెప్పలేదు. ఈ రోజు వచ్చిన తీర్పును వారికి నచ్చినట్లు అన్వయించుకుని ప్రచారం చేసుకుంటున్నారు. ఎంత సేపూ తప్పు చేయలేదని చెప్పరు.. చేసిన విధానం బాగాలేదంటూ మాట్లాడుతున్నారు. మీరు చేసిన దొంగపని విచారణ సంస్థలు, కేంద్ర సంస్థలు అంగీకరించాయి కాబట్టి ఆయన రిమాండ్‌కు వెళ్లాడని అమర్‌నాథ్ అన్నారు. ఈ రోజు కేసు కొట్టేసినట్లు ఎల్లో మీడియా బాకాలు కొట్టుకుంటోంది. ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు చేతికి పడిన సంకెళ్లు, ఆయనపై పడ్డ మచ్చను నిరూపించుకోవాలిన్నారు. వీటన్నిటికన్నా మించి రేపు ప్రజా క్షేత్రంలో ప్రజలు నిర్ణయిస్తారు. చంద్రబాబు చేసిన తప్పును ప్రజలు గమనిస్తున్నారు. తప్పకుండా ప్రజాకోర్టులో మరొకసారి శిక్ష పడే రోజు త్వరలోనే ఉందన్నారు. లేని పార్టీకి ఎవరు అధ్యక్షులు అయితే మాకేంటని కాంగ్రెస్‌పై వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్తును గొడ్డలితో నరికిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. అలాంటి పార్టీ ఈ రాష్ట్రంలో ఉండకూడదని ప్రజలు నిర్ణయించుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 0.4 శాతం నోటా కంటే తక్కువ వచ్చింది. అటువంటి లేని పార్టీ గురించి చర్చించుకోవడం అనవసరం అని మంత్రి అన్నారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు అన్నదమ్ములు చాలా మందికి ఉంటారు. ఉన్నోరంతా ప్రధానులు, రాష్ట్రపతులు కాలేరు కదా అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సీట్లు కాదు కదా ఓట్లేసే వారు లేరు. దానికి ఈ రాష్ట్రానికి వారు చేసిన అన్యాయం కారణం.. మనం కలిసి నిర్మించుకున్న ఉమ్మడి రాష్ట్రాన్ని విడగొట్టింది వారు. రాష్ట్ర భవిష్యత్తును గొడ్డలితే నరికిన పార్టీ కాంగ్రెస్. అలాంటి పార్టీ ఈ రాష్ట్రానికి ఉండకూడదు అని ప్రజలు అనుకున్నారు. అలానే లేకుండా చేశారు. నాకు తెలిసి ఆ పార్టీ ప్రభావం జీరో అనేదే నా అభిప్రాయం అని మంత్రి అన్నారు.

# అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్‌లకు ఛాన్స్

**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా అబ్యర్థుల ఖరారు**

**సమాచారం ఇచ్చి నామినేషన్లకు సిద్ధం కావాలన్న అధిష్టానం**





హైదరాబాద్,జనవరి16(అక్షరం న్యూస్):

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్ పేర్లను ఖరారు చేస్తూ వారికి సమాచారం ఇచ్చింది. వీటితో పాటు గవర్నర్ కోటాలో కూడా ఇద్దరి పేర్లను కరారు చేసినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భర్తీ చేయాల్సిన నాలాగు ఎమ్మెల్సీ సీట్లకు అభ్యర్థుల్ని ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటాలో అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్.. పేర్లను ఖరారు చేయగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ పేర్లను కాంగ్రెస్ ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. గురువారమే నామినేషన్లకు చివరి తేదీ ఉంది. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించి గడువు ముగుస్తుంది. అనేక రకాల ఈక్వేషన్లు, అనేక రకాల వ్యక్తులను పరిగణలోకి తీసుకున్న తర్వాత అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఈ రెండు స్థానాలు పోటీ లేకుండా కాంగ్రెస్ ఖాతాలోనే పడే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా గవర్నర్ కోటాకు సంబంధించి కోదండరామ్, జావెద్ అలీ ఖాన్ కొడుకు అమీర్ అలీ ఖాన్ పేర్లను ఖరారు చేశారు. సియాసత్ పత్రిక సంపాదకుడు జాహెద్ అలీ ఖాన్ కుమారుడు అమీర్ అలీ ఖాన్. జాహెద్ అలీ ఖాన్‌కే చాన్స్ ఇవ్వాలనుకున్నా ఆయన రాజకీయ పదవులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ నలుగురి ఎంపిక చేశారు. అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తమ ఎమ్మెల్యే సీట్లను త్యాగం చేశారు. అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో బల్మూరి వెంకట్ హుజూరాబాద్ ఉప ఎన్నిక నుంచి పోటీ చేశారు. తక్కువ ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత పార్టీ ప్రయోజనాల దృష్ట్యా పోటీ నుంచి తప్పుకోవాలని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ ఇద్దరూ పోటీ నుంచి తప్పుకున్నారు. బల్మూరి వెంకట్ విద్యార్థి ఉద్యమం నుంచి ఉన్నారు. అనేక ఉద్యమాలు చేశారు. ఎన్ ఎస్ యూఐ తరపున అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపించారు. టీఎస్ పీఎస్ సీలో పేపర్ లీక్, ఇతర అక్రమాలకు సంబంధించి గట్టిగా పోరాటం చేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. పార్టీ కోసం కష్టపడి పని చేశారు, జైలుకి కూడా వెళ్లారు.ఇక, అద్దంకి దయాకర్ పార్టీ వాయిస్ ను అనేక వేదికలపై బలంగా వినిపించారు.కోదండరామ్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ముందుగానే హామీ ఇచ్చింది. ఆ ప్రకారం ఇప్పుడు ఆయనను ఎమ్మెల్సీ చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి కూడా ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనకు వెళ్లే ముందు రేవంత్ రెడ్డి మొత్తం జాబితాపై కసరత్తు చేసి వెళ్లారు.

ఈనెల 29న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. సంఖ్యాబలం పరంగా చూస్తే కాంగ్రెస్‌కు ఒక ఎమ్మెల్సీ, బీఆర్ఎస్‌కు ఇంకో ఎమ్మెల్సీ వస్తుంది. కానీ, ఎన్నికలసంఘం ఈ రెండు స్థానాలకు వేర్వేరుగా నోటిఫికేషన్లు, వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్ పార్టీకే రెండు ఎమ్మెల్సీ స్థానాలు దక్కనున్నాయి. ఒక అభ్యర్థికి కనీసం 59.5 ఓట్లు లభిస్తే ఆ అభ్యర్థిదే గెలుపు. అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 64 మంది సభ్యుల బలం ఉంది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల ప్రకారం 2 స్థానాలకు వేర్వేరుగా 119 మంది సభ్యులు

రెండుసార్లు ఓట్లు వేయాల్సి ఉంటుంది. అంటే మెజారిటీ ఉన్న కాంగ్రెస్ సభ్యులు రెండుసార్లు ఓటేస్తారు. అలా రెండు స్థానాలూ కాంగ్రెస్‌కే దక్కుతాయి. బీఆర్ఎస్ పోటీ పెట్టే అవకాశం లేదు. ఎమ్మెల్సీలుగా ఉన్న కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఎమ్మెల్సీలుగా వీరిద్దరికీ 30 నవంబర్ 2027 వరకు గడువు ఉన్నా.. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవడంతో ఇద్దరూ గతనెల 9న తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు.

# రాజాసింగ్‌కు మరోమారు బెదరింపు కాల్స్

హైదరాబాద్,జనవరి16((అక్షరం న్యూస్):

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. వరుసగా రెండు రోజుల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని రాజాసింగ్ డీజీపీ రవి గుప్తాకు ఫిర్యాదు చేశారు. శ్రీరామనవమి రోజున శోభయాత్ర చంపేస్తామంటూ కాల్స్ వస్తున్నాయన్న రాజా సింగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే బెదిరింపులకు తాను భయపడనన్న రాజాసింగ్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతదూరమైన వెళ్తానని చెప్పారు. తాను రాముడి శోభయాత్ర చేసే తీరుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గతంలో కూడా ఇలాంటి బెదిరింపు కాల్స్ చాలానే వచ్చాయి. కొద్దిరోజుల క్రితం రాజాసింగ్‌ను చంపేస్తామంటూ దుండగులు బెదిరింపు కాల్స్ చేయడంతో.. పాకిస్థాన్ నుంచి ఆ కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ వీడియోలను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఇప్పుడు మరో వారం రోజుల్లో అయోధ్యలో శ్రీరామప్రాణ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో ?రాజాసింగ్ కు ఇలాంటి బెదిరింపు కాల్స్ రావడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# నార్సింగ్‌లో దారుణం

**వాచ్‌మెన్‌ను హత్య చేసిన మేస్త్రీ**

రంగారెడ్డి,జనవరి16అక్షరం న్యూస్):

నార్సింగీలో దారుణం జరిగింది. మంచిరేవులలో జంగయ్య అనే వాచ్ మన్ దారుణ హత్యకు గురయ్యాడు. ఇద్దరు మధ్య వివాదం చెలరేగింది. చినికి చినికి గాలి వానగా మారి జంగయ్యను మేస్త్రి అర్జున్ హత్య చేశాడు. సమాచారం అందుకున్న నార్సింగీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. హంతకుడికి కోసం దర్యాప్తు చేపట్టారు.నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో స్క్రాప్ అమ్ముకుంటున్నాడనే కోపంతో జంగయ్యపై మేస్త్రి అర్జున్ దాడి చేశాడు. ఈ దాడిలో వాచ్ మెన్ జంగయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన మేస్త్రి అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

# హనుమాన్ అతిపెద్ద విజయం

హైదరాబాద్,జనవరి16(అక్షరం న్యూస్):

సంక్రాంతి సీజన్ వస్తుందంటే సినిమాల సందడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకూ సినిమాలను రిలీజ్ చేయడానికి అదే సరైన సమయం అని చాలామంది దర్శక నిర్మాతలు నమ్ముతారు. అందుకే ముందుగానే తేదీలనూ ప్రకటిస్తుంటారు. ప్రతిసారిలానే ఈసారీ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది. తెలుగులో అగ్ర తారలైన నాగార్జున,వెంకటేశ్,మహేశ్ బాబుతో పాటు చిన్న హీరో సజ్జా తేజ నటించిన సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. నాసామి రంగా, సైంధవ్,గుంటూరు కారంతో పాటు, మనుమాన్ చిత్రాలు సంక్రాంతిబరిలో నిలిచాయి. మొత్తంగా సంక్రాంతి సినిమాలు బాగానే డబ్బు చేసుకున్నాయి. సంక్రాంతి పండగ సందర్భంగా నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ 'గుంటూరు కారం' జనవరి 12న విడుదలైతే, అదే రోజు చిన్న సినిమా 'హనుమాన్' కూడా విడుదలైంది. ఈ సినిమాకి ప్రశాంత్ వర్మ దర్శకుడు, తేజ సజ్జ కథానాయకుడు. తరువాత జనవరి 13న సీనియర్ నటుడు వెంకటేష్ నటించిన 'సైంధవ్' విడుదలయింది, దీనికి శైలేష్ కొలను దర్శకుడు. జనవరి 14న నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటించిన 'నా సామిరంగ' విడుదలైంది. విజయ్ బిన్ని మొదటిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇది, ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చారు. సినిమా కూడా సంక్రాంతి పండగలో భాగం, అందుకే చిత్ర పరిశ్రమలో కూడా సంక్రాంతి పండగ సెలవులని వ్యాపారానికి అనుగుణంగా మలుచు కోవడానికి నిర్మాతలు ఈ పండగకి సినిమాలు విడుదల చేస్తారు. మామూలుగా అయితే రెండు సినిమాలు ఒకేరోజు విడుదలవుతాయి, కానీ ఇలాంటి పండగలప్పుడు నాలుగు సినిమాలు విడుదలైనా, ప్రేక్షకులు చూస్తారని నిర్మాతల భరోసా. అందుకే ఇలా నాలుగు సినిమాలు వేటికవే వైవిధ్యంగా వున్నవి ప్రేక్షకులని అలరిస్తాయని అనుకున్నారు. మొదటి రోజు రెండు సినిమాలు విడుదలయ్యాయి. ప్రశాంత్ వర్మ కొంతవరకు గ్రాఫిక్స్ వుపయోగించి తెలుగులో సూపర్ హీరో చిత్రాన్ని ఈ 'హనుమాన్' సినిమాతో ప్రేక్షకులకి పరిచయం చేసాడు. ఇందులో తేజ సజ్జ సూపర్ హీరో గా నటించాడు. ఈ సినిమాకి మొదటి రోజు థియేటర్స్ కొందరు ఇవ్వలేదు, అందుకని ఈ సినిమా ప్రీమియర్ ఆటలు ఎక్కువ వేసుకున్నారు. సంక్రాంతి సినిమాలల్లో ముందు విడుదలైంది ఈ 'హనుమాన్' సినిమానే. అయితే అనూహ్యంగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ, అనుకున్నదానికంటే చాలా పెద్ద విజయం సాధించింది 'హనుమాన్' సినిమా. ప్రేక్షకులు ముఖ్యంగా పిల్లలు ఈ సినిమాని చూడటానికి ఎగబడ్డారు అనే చెప్పాలి.

# రాష్ట్ర భవిష్యత్ కోసం మంచి నిర్ణయం తీసుకోవాలి: కామినేని



తెనాలి,జనవరి16(:అక్షరం న్యూస్):

రాష్ట్రం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. తెలిసో, తెలియకో రాష్ట్రంలో ఒక పిచ్చి మొక్క నాటామని వ్యాఖ్యానించారు. తెనాలిలో దివంగత నేత, మాజీ మంత్రి యడ్లపాటి వెంకట్రావు నివాసంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆయన అల్పాహారం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తమది రాజకీయ భేటీ కాదని, ఆత్మీయ సమావేశం మాత్రమేనన్నారు. ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే విషయం భాజపా, జనసేన, తెదేపా ముఖ్య నేతలు చూసుకుంటారని చెప్పారు. రాష్ట్రంలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని విమర్శించారు. కరెంటు, పెట్రోలు, నిత్యావసరాల ధరలు పెంచిన ప్రభుత్వం.. రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు తమవంతు పాత్ర పోషించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

### పీకే రామయ్య క్యాంపులో తాగునీటికి ఏర్పాట్లు



**జ్యోతి నగర్ జనవరి 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పైప్లైన్ మరమ్మతు పనులు నిర్వహిస్తున్నారు. మాజీ కార్పొరేటర్ కత్తిరిమల రమేష్ స్వయంగా పైప్లైన్ పనులను పరిశీలిస్తున్నారు. గత పది రోజులుగా అన్నపూర్ణ కాలనీ పీకే రామయ్య క్యాంపు ఇందిరమ్మ కాలనీ వాసులకు త్రాగునీరు అందించేందుకు కొత్తగా వేసిన పైపులైన్ మట్టితో కూడుకపోయినందున దాన్ని గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నా మని కత్తిరిమల రమేష్ తెలిపారు. త్వరలో వీరందరికీ తాగునీరు అందించే విధంగా ప్రయత్నం జరుగుతున్నాయి అని చెప్పారు. శాసనసభ్యులు ఇటీవల పీకే రామయ్య క్యాంపు వచ్చిన సమయంలో కాలనీవాసులు తాగునీటి సమస్య గురించి విన్నవించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే తగిన ఆదేశాలు జారీ చేశారు.

### ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు ...హాజరైన ఎమ్మెల్యే విజయ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 15 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమాన్ని సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు డప్పు చప్పుళ్ళ మధ్య ముదిరాజ్ కులానికి చెందిన మహిళలు బోనాలెత్తి గ్రామ శివారులోని పెద్దమ్మతల్లి దేవాలయానికి కాలి నడిపిన వెళ్లి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణరావు , మరియు మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

### నర్సంపేటలో శబరిమలై జ్యోతి దర్శనం



**వరంగల్ జిల్లా/నర్సంపేట జనవరి 15 అక్షరం న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర జ్యోతి దర్శనం 15 జనవరి 2024 ఆదివారం రోజున సాయంత్రం ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో అయ్యప్ప స్వామి ఆభరణాలు మాదారం చంద్రశేఖర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య గుప్త, శింగిరికొండ మాధవశంకర్ గుప్తా స్వగృహంలలో పూజలు నిర్వహించి స్వామివారి ఆభరణాలను,మాలదార స్వాములు భక్తులు మంగళ వాయిద్యాలు టపాసుల సంబరాలతో ప్రధాన రహదారుల గుండా గ్రామ ప్రజలు దర్శనం చేసుకోగా ఆలయంలోకి ప్రవేశించగా ఆలయ చైర్మన్ శిరస్సుపై ఆభరణాలు తీసుకొని ఆలయ అర్చకుల చేతుల మీదుగా గర్భగుడిలో స్వామివారికి అలంకరించి పూజలు జరిపించగా మకర సంక్రాంతి జ్యోతులు ఆలయ శిఖరం పై వెలిగిస్తూ శబరిమలై జ్యోతి దర్శనం ప్రజలకు ఆసక్తికరంగా అనిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు మాలధారణ స్వాములు గురుస్వాములు గుమస్తాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఈ నిరుపేద వికలాంగుడిని గుర్తించాలి...!

**- ఆకలితో నీరసంగా పడిపోయిన వృద్ధురాలిని చేరదీసి తన ఆకలి తీర్చిన వికలాంగుడు ఓదెల నరేష్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 16 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబానికి బిడ్డగా పుట్టి. ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్న వికలాంగుడు ఓదెల నరేష్. మానవ దృక్పథంతో మంగళవారం రోజున రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణ ఆవరణలో ఒక వృద్ధురాల ఆకలితో అలమటిస్తూ ఉండడం చూసి ఆ వృద్ధురాలి ఆకలి తీర్చాను నేను 2016 నుండి ఇప్పటివరకు అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు ఇప్పటివరకు చేస్తూనే ఉన్నాను అలాగే కరోనా టైంలో మాస్కులు చలికాలంలో దుప్పట్లు ఎండాకాలంలో వాటర్ బాటిల్ కూడా అందించడం జరిగింది. ఈ వికలాంగుడు ఓదెల నరేష్.నా తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు అయినప్పటికీ కూడా నేను గొప్ప మనసుతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాను నేను డిగ్రీ ఐటిఐ వరకు చదివినాను ఈ వికలాంగుడిని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గుర్తించి ఈ నిరుపేద వికలాంగుడిని ఆదుకోవాలని మనసారా తలవంచి ప్రాధేయ పడుతున్నాను.

# రైతును రారాజుగా చేసే మహాకార్యంలో వ్యాపారులదే ప్రముఖ పాత్ర....!

**- రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు వ్యాపారులు కృషి చేయాలని సూచన.**
**- వ్యాపారుల అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన కృషి చేస్తా.**
**- వేములవాడలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నా "ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్".**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 16 (అక్షరం న్యూస్):** రైతులను రారాజులుగా చేసే మహాకార్యంలో వ్యాపారులే ప్రముఖ పాత్ర పోషించాల్సి ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని త్రినేత ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాటన్ ట్రేడర్స్ అసోసియేషన్ మరియు ఫరిలైజర్స్, ఫెస్టిసిడ్స్ %డ% సిడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రత్యేక కృషి చేయాలనీ సూచించారు. అంతేకాకుండా వ్యాపారుల అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫర్టిలైజర్ %డ% సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుం లక్ష్మీ కాంతారావు, చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతలకోట రవి, కోశాధికారి ధైత కుమార్, ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, కోశాధికారి చీకోటి



శ్రీనివాస్, దికొండ అశోక్, కాంగ్రెస్ నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, సంఘ స్వామి, కనికరపు రాకేశ్, పుల్కం రాజు, పులి రాంబాబు, తో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





# విజయరమణరావును సన్మానించిన పిఆర్టియుటిఎస్ సభ్యులు

**పెద్దపల్లి టౌన్ జనవరి 16 అక్షరం న్యూస్:** తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యేను కోరారు పిఆర్టియుటిఎస్ సభ్యులు పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో పెద్దపల్లి జిల్లా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు అనంతరం శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పిటిఆర్టియుటిఎస్ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం పిఆర్టియుటిఎస్ వారి నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు



కృష్ణమూర్తి మరియు టీచర్స్ యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నేతలు గొపగని సరయ్య గౌడ్ అంతటి అన్నయ్య గౌడ్ సయ్యద్ మస్రత్ భూతగడ్డ సంపత్ వేగోళం అబ్బాయ్ గౌడ్ ఉప్పు రాజు బోడ్డుపల్లి శ్రీనివాస్ రాఘవపూర్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# మీ ఇంట్లో ఒకడిగా ఉంటా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా...!

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్.**
**- కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్.**
**- ఘనస్వాగతం పలికిన సనుగుల గ్రామప్రజలు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి – 16 (అక్షరం న్యూస్):** మీ ఇంట్లో ఒకడిగా ఉంటా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం చందుర్తి మండలం సనుగుల,దేవునితండా గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు..వేములవాడ ఎమ్మెల్యే గా ఎన్నికై మొదటిసారి సనుగుల గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు..ఇటీవల మరణించిన దేవుని తండా సర్పంచ్ భూక్య పంతులు నాయక్,గంగాధర రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన చందుర్తి మండలప్రజలతో పాటు,సనుగుల దేవుని తండా గ్రామాల ప్రజానీకానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఇంతటి గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణపడి ఉంటాను అన్నారు..మీరు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు ప్రభుత్వ విప్ గా మరో మెట్టెక్కించారని అన్నారు..ఎన్నికల ప్రచార సమయంలో మీకు చెప్పినట్టుగానే మీ ఇంట్లో ఒకడిగా



ఉంటానని మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదట గా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం కింద 10 లక్షల వరకు అమలు చేశామన్నారు.. నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..





# పాకాల ఆయకట్టుకు సాగునీరు ఇస్తారా లేదా?

**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ జనవరి 16 అక్షరం న్యూస్:** మండలంలోని పాకాల సరస్సు ఆయకట్టుకీ మొత్తం తైబందినీ ఎమ్మెల్యే అధికారికంగా ప్రకటించడంతో రైతులు నార్లు పోసుకొని,కొంతమంది రైతులు దుక్కి,దమ్ము చేసుకుని నార్లు వేసుకున్నాక,నీళ్లురావని కాంగ్రెస్ పార్టీ నేతలు వితండ ప్రకటనలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా సాగు 100% ప్రకటించిన ఎమ్మెల్యే ఒక్కమాట మాట్లాడకుండా మౌనం వహించడంపై ఖానాపురం బి ఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.

- ఈ సందర్భంగా ఒడిసిఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ.
- పాకాల ఆయకట్టుకు సాగునీరు ఇస్తారా..? లేదా...?
- 3 గ్రామాలకు సాగునీరు వెళ్లే సంగె%శీ% కాలువకి దొంగచాటుగా అడ్డుకట్ట వేయడంలో ఎవరి ప్రమేయం ఉందో ఎమ్మెల్యే తెలపాలి.
- రైతులకు యాసంగి పంట విషయంలో ఆశలులేపి సరిచప్పుడూ లేకుండా ఎమ్మెల్యే మౌనం ఎందుకో?
- ముందుగానే డిసెంబర్ నెలలోనే 100% ఆయకట్టుకి తైబంది నిర్ణయించిన ఎమ్మెల్యే ఎక్కడ..?
- గత యాసంగి సీజన్ లో పెద్ది సుదర్శన్ రెడ్డి జనవరి 15 నాడు మొత్తం తైబంది ప్రకటించి 80 రోజులపాటు రామప్ప- పాకాల ప్రాజెక్టు ద్వారా నీళ్లు పోయించి ఒక్క ఒకరం ఎండకుండా సాగునీరు అందించిండు.

**కాంగ్రెస్ పార్టీ పేరుతో ప్రకటనలు చేసి రైతులను గ్రామాల వారిగా విడగొట్టి కొట్టుకునే కాడికి తెస్తుంటే ఎమ్మెల్యే ఉన్నట్టా..లేనట్టా...?**

- పాకాల చరిత్రలోనే తైబంది విషయంలో ఇంత గందరగోళం ఏన్నడైనా ఉన్నదా?



- ఎప్పుడూ రైతుల పక్షాన నిలబడే మా పెద్ది'గుర్తుకు వస్తున్నాడు రైతులకు...
- గోదావరి జలాల కోసం ప్రాజెక్టును కట్టి మండే ఎండాకాలంలో యాసంగికీ 100% నీళ్లిచ్చిన ఘనత పెద్దన్నదే.
- వారం రోజులుగా పాకాల ఆయకట్టు రైతులు ఆందోళనగా ఉంటే ఎమ్మెల్యే మాట మాట్లాడకుండా రామప్పలో ప్రాజెక్టును చూడకుండా,చిల్లర నాయకులను పంపడం చూస్తుంటే రైతుల్లో మరింత ఆందోళన పెరుగుతుంది.
- ఇప్పటికే నార్లు పోసుకున్న రైతులు,కౌలు చేస్తున్న రైతులు నిండా మునిగారు,నీళ్లులేక నారుమళ్లు దెబ్బతిన్నాయ్.
- పైపులైన్ లో చిన్న లీకేజీని అరికట్టాల్సింది పోయి,దీన్నే అడ్డంపెట్టుకుని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న చేతకాని ఎమ్మెల్యే%డ%అధికార పక్షం
- ఒక్క ఎకరం ఎండిన ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి.
- రేపటి లోగా కలెక్టర్ ,ఆర్డీవో అధికారికంగా ప్రకటన చేయాలి.
- 100% ఆయకట్టుకీ నీళ్లు అందుబాటులో ఉన్నా నీళ్లిచ్చే దమ్ములేదా?
- గతంలో కాంగ్రెస్ దొంగ నాయకులు ప్రాజెక్టు భూటకమని,పాకాల లోకి చుక్క నీరు వచ్చిన ఆ నీళ్ళతోటే "పెద్ది పాదాలు కడిగి నెత్తిమీద పోసుకుంటామని" వీళ్లు ప్రకటనలు చేస్తే...
- వీళ్ల నాయకుడు ఎమ్మెల్యే నేమో ప్రాజెక్టు ద్వారా 100% నీళ్లిస్తామని ప్రకటన చేసిండు.
- ఎమ్మెల్యేకు నీళ్లివ్వడం చేతకాకపోతే రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.
- మీకు(కాంగ్రెస్) చేతకాకపోతే బహిరంగంగా క్షమాపణ కోరుతూ మాకు అప్పచెప్పండి.మా నాయకుడు "పెద్దన్న" ఆధ్వర్యంలో 100% సాగునీటిని అందించి రైతు పక్షాన నిలబడి పంటకు సరిపడా నీళ్లు అందించే బాధ్యత మేము మా పార్టీ( బి ఆర్ ఎస్ )తరుపున తీసుకుంటాం.
- ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,రాగంపేట సర్పంచ్ ఐలయ్య,తక్కలపెల్లి బాబు రావు,మౌలానా,కర్ర క్రిష్ణా రెడ్డి,యాకుబ్ పాషా,కోరె సుధాకర్,రాధారపు అశోక్,రాం నర్సింహారెడ్డి,అశోక్,రామస్వామి,కుమార్,పూలు నాయక్,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరన్నకు రథోత్సవం...

■ 56 ఏండ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయం ■ ప్రధాన ఆకర్షణగా పీ వీ రథం,మేకల బండ్లు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):** కొత్తకొండ జాతరలో ఎడ్లబండ్ల రథాలు ప్రధాన ఆకర్షణ నిలిచాయి. కొత్తపల్లి నుంచి కొత్తకొండకు రథాలు చేరుకోగా, పది కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపల్లిలో ఉదయం ప్రారంభమైన ఎడ్లబండ్ల రథయాత్ర మకర సంక్రాంతి రోజున రాత్రి కొత్తకొండకు చేరుకుంది. ప్రతీ ఏటా సంక్రాంతిన ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు తిరగడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీ 56 ఏళ్ల నుంచి వస్తుంది. కొత్తపల్లి రథాల గురించి సాక్షాత్తు ఆ వీరభద్ర స్వామి వేచి చూస్తాడని చరిత్ర చెబుతోంది. కొత్తకొండలో 5 ఎడ్లబండ్లతో 1968లో రథయాత్ర ప్రారంభించారు. ప్రస్తుతం 75 రథాలకు పైగా పాల్గొనడం విశేషం.ఈ సంవత్సరం సంక్రాంతికి ప్రారంభమైన ఎడ్లబండ్ల రథాలు నేటి వరకు అలా ప్రారంభమై రథయాత్రలో ఎడ్లబండ్ల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. గత జాతరకు 70 కి పైగా రథాలు వచ్చాయి.



**కొత్తపల్లిలో సందడి..** కొత్తపల్లి గ్రామంలో జనవరి మొదటి వారం నుంచే పండగ వాతావరణం కనిపిస్తుంది. ఎడ్లబండ్లను శుభ్రం చేసి వాటికి రంగులను అద్దుతారు. రథాన్ని పూలు, వస్త్రాలతో అలంకరిస్తారు. గ్రామంలో రథయాత్ర ఉత్సవ కమిటీ సైతం ఏర్పాటు చేశారు. 15న ఉదయం కొత్తపల్లి గ్రామంలో పూజలు ముగించుకొని బయలుదేరిన రథాలకు వివిధ గ్రామాల ప్రజలు హారతులు పడతారు. రాత్రి 10 గంటలు దాటాక ఈ రథాలన్నీ కొత్తకొండకు చేరుకుంటాయి. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తాయి. రథయాత్రను చూడడాని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు.

**ప్రధాన ఆకర్షణగా పీ వీ ఇంటి రథం, మేకల బండ్లు..**

పీ వీ స్వగృహం నుండి పీవీ సోదరుడి కుమారుడు పీ వీ మదన్మోహన్ ఆధ్వర్యంలో రథం కొత్తకొండకు తరలివచ్చింది. ఈ సందర్భంగా పీ వీ మదన్మోహన్ మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా పీ వీ ఇంటి నుండి కొత్తకొండకు రథం వెల్లడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదే సాంప్రదాయాన్ని తాము కొనసాగిస్తున్నట్లు, ఇందుకు గ్రామస్తుల ప్రోత్సాహం ఎంతో ఉందని చెప్పారు. ముందుగా పీ వీ ఇంటి వద్ద ఎడ్ల బండిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తకొండకు చేరుకున్న రథాలతో జాతర ప్రాంగణం కోలాహలంగా మారింది. డప్పు, డోలు, వాయిద్యాలు, కోలాట బృందాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్లబండ్ల రథాలకు ఏర్పాటుచేసిన మైక్ సెట్స్ పాటలతో జాతర ప్రాంగణం మారుమోగింది. అనంతరం దేవస్థానం చుట్టూ ఎడ్లబండ్ల రథాలతో ప్రదక్షణలు చేసిన అనంతరం పూజలు నిర్వహించారు. వేలేరు గ్రామస్తుల మేకల రథం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.



## ఈనెల 18న విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని టిఎన్టియుసి ఆఫీసులో ఉదయం 10 గంటలకు అన్న చిత్ర పటంకు పూలమాల ఆవిష్కరణ,అనంతరం ఏరియాహాస్పిటల్ నందు పండ్ల పంపిణీ కార్యక్రమం,మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలుగుదేశం పార్టీ రామగుండం కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు కోటగిరి పాపయ్య ప్రధాన కార్యదర్శి సంఘపు రాజులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు పార్టీ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు సకాలంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )జనవరి 16:** యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పోలీసు కానిస్టేబుల్లు కొత్తపల్లి రాజేందర్, భిర్రు భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సంక్రాంతి పండుగను పురస్క రించుకొని సోమ వారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడలు నిర్వహించడం ద్వారా క్రీడకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు. వీలుంటుందని దీని పై యువకులు, వారి తల్లి దండ్రులు అవగహనకల్గి ఉండా లని అన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబర్చిన జట్టులకు మొదటి బహుమతి మోమెంటోతో పాటు రూ. 15 వందలు, ద్వితీయ బహుమతి రూ. వెయ్యి తృతీయ బహుమతి రూ.5 వందలు అందించారు. ఈ కార్యక్రమంలో కదారి శ్రీనివాస్, భిర్రు ప్రవీణ్ కుమార్, సమ్మయ్య బిర్రు శంకర్, గ్రామ యువకులు, క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న వర్ధంతి సభ విజయవంతం చేయండి..!



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగు జాతిని ప్రపంచవ్యాప్తంగా కీర్తి గాంచిన తెలుగు జాతి గర్వించదగ్గ తనయుడు తెలుగు నటన సార్వభౌముడు మద్రాస్ నుంచి ఫిలిం ఇండస్ట్రీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తరలించిన ఘనుడు డాక్టర్ నటరత్న నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 18 గురువారం రోజున రామారావు కి గాంధీనగర్ టిడిపి కార్యాలయం ఘన నివాళి అర్పించనున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు తెలిపారు.గాంధీ నగర్ లో పార్టీ ఆఫీసుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కూడా ఉదయం 10 గంటలకు హాజరు కాగలరని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దపల్లి రూరల్ జనవరి 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామానికి చెందిన పిట్టల సుగుణ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న దేవసాని శ్రీనివాస్ (సామాజిక కార్యకర్త) మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తన వంతు గా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం, అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాదరవేని సతీష్, షేక్ గౌస్, బుర్ర గడ్డ అనిల్, పిట్టల రాకేష్, షేక్ అమీర్, దురిశెట్టి అరవింద్, పిట్టల రాజయ్య, పిట్టల స్వామి తదితరులు యువకులు పాల్గొన్నారు.

# ఏటీఎం దొంగను నాలుగు గంటల్లో పట్టుకున్న నర్సంపేట పోలీస్ బృందం

**- అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్**

**జనవరి 16 (అక్షరం న్యూస్):** నర్సంపేట పట్టణంలోని 15.01.2024 రోజు రాత్రి గుర్తుతెలియని దుండగులు ఐదు ఏటిఎం లను చోరీకి ప్రయత్నించి విఫలం కావడంతో ఉద్దేశపూర్వకంగా అట్టి ఏటీఎంలను రాళ్లతో ధ్వంసం చేసినారు. ఇట్టి విషయంలో నర్సంపేట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి సి సి టీవీ ఫుటేజ్ , లోకల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా నిందితుడిని గుర్తించి కేవలం నాలుగు గంటలలో నేరస్తుని పట్టుకోని పలు కేసులు నమోదు చేయడం జరిగింది.

నేరస్తుడు మేడిద వంశీ (19) తండ్రి పేరు, రవి, గ్రామం, మాదన్నపేట, కొరియర్ బాయ్ గ పని చేసుకుంటూ జల్సాలకు అలవాటు పడి తాగుడుకు బానిసై ఏటీఎంలలో దొంగతనం చేయాలని ప్లాన్ చేసుకొని నిన్న రాత్రి ఐదు ఏటీఎంలో డబ్బులు దొంగతనం చేయడానికి ప్రయత్నించినాడు. 1) ఎస్ బీ ఐ ఏటీఎం ద్వారక పేట రోడ్డు 2) ఎస్ బి ఐ ఏటీఎం మల్లంపల్లి రోడ్డు 3) హెచ్ డి ఆఫ్ సి ఏటీఎం వరంగల్ 4) కెనరా బ్యాంక్ ఏటీఎం నెక్కొండ రోడ్డు 5) కోటక్ మహేంద్ర బ్యాంక్ ఎటిఎం పాకాల రోడ్

కానీ డబ్బులు తీయడం సాధ్యం కాక పోయేసరికి ఏటీఎంలను రాళ్లతో ధ్వంసం చేసినాడు.

దాదాపు ఈ ఐదు ఏటీఎం ల ఆస్తి నష్టం 4.5 లక్షలు జరిగింది.

ఇట్టి కేసును చేదించడంలో హెచ్ సి -631 ఎండి. అక్బర్ పాషా, పీసీ 2110 ఆర్ .శ్రీధర్, పిసి 1396 టి .రమేష్ ముఖ్య పాత్ర పోషించారు. ఇట్టి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్యాప్తు చేసిన ఎస్. రవి, ఎస్సై ఆఫ్ పోలీస్, ఎస్ ఐ రవికుమార్ ,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నర్సంపేట వారిని డైట్ చేసిన పి. తిరుమల్, ఏసిపి నర్సంపేట వారిని ప్రత్యేకంగా అభినందించిన సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఈస్ట్ జోన్ వరంగల్ కమిషనరేట్ పి. రవీందర్ జరిగింది.



# బిల్కిస్ భానో తుజే సలాం.!

**- రెండు దశాబ్దాల బిల్కిస్ న్యాయ పోరాటం.**

**- ఎట్టకేలకు గెలిచిన న్యాయం. నింధితులకు శిక్ష.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 16,అక్షరం న్యూస్:** 2002 లో గోధ్రా రైలులో సంభవించిన మారణకాండ ను సాకుగా చూపిస్తూ అమాయక ముస్లిం ప్రజానీకంపై జరిగిన ఘోరమైన హత్యాకాండ, మహిళలపై అత్యాచారాలు ప్రపంచ మానవాళి సిగ్గుపడేలా చేసింది. రోజుల తరబడి ఈ మారణ హోమం జరిగినా అక్కడి ప్రభుత్వం ఏమి తెలియనట్లు నటించడం అందరికీ తెలిసిన విషయమే. దేశ విదేశాల్లో ఖండనలు,నిరసనలు వెల్లువిత్తాయి.ఆనాటి మారణ కాండ వెనుక అప్పటి గుజరాత్ ప్రభుత్వమే ఉందని ఈ నాటికి ఓ సామాజిక వర్గం నమ్ముతుంది. రెండు దశాబ్దాల కాలం గడిచి పోయినా ఆ గాయాలు ఇంకా మానుకోలేధు, ఇంకా కోర్టు కేసులు నడుస్తూనే ఉన్నాయి. అప్పటి అధికార నాయకులు ఎంత ఎత్తుకు ఎదిగినా, రెండు దశాబ్దాలు గడిచినా ఆ మారణ కాండ తాలూకు మరకలను చెరిపివేయ లేక పోతున్నారు, నింధితులైన మానవ మృగాలను రక్షించేందుకు అధికార,అనధికార,ఛాందస వాదులు, ఎంత ప్రయత్నం చేసినా, నిలువ లేక పోతున్నారు. బహుశా దీన్నే దైవ నిర్ణయమంటారో ఏమో ...! హీనతి హీనంగా అచేతన మహిళలను చేరుస్తూ' పసిపిల్లల ను 'తల్వార్ మోన' ల పై లేపి కిరాతకంగా చంపిన రాక్షస మూకల ను ఎలా సమర్దిస్తారు.? అదొక నర మేధం, గురి పెట్టి, వేటాడి,వెంటాడి, మహిళల పై అత్యాచారాలు చేసిన ఉన్మాదులకు సన్మానాలా..! ఎటు వైపు వెళుతుంది సమాజం.! రాబోయే యువత కు ఇచ్చే సందేశం ఇదేనా.! మతం పేరిట జరిగే మానవ విభజన ఇంత క్రూరంగా ఉంటుందా.?దాడుల నుండి తప్పించుకోవటానికి 2002 మార్చి మూడవ తేదీన గుజరాత్ లోని అహ్మదాబాద్ కు దగ్గరలోని రంధిక్ పూర్ అనే గ్రామం విడిచి పోతున్నకుటుంభం లో ఐదు నెలల గర్భవతిగా ఉన్న బిల్ కిస్ బానో అనే 21 ఏళ్ల మహిళపై సామూహిక అత్యాచారం జరిపి ఆమె మూడేళ్ల పసి బాలికతో సహా 7గురు కుటుంబ సభ్యులను దారుణంగా హత్య చేశారు.ఈ దారుణ మరణ కాండ విషయం లో చేసిన ఫిర్యాదును నిందితులను కనుగొనలేకపోయామని, ఈ కేసును మూసివేయాలనుకున్నట్లు గుజరాత్ పోలీసులు ప్రకటించడం తో పాటు కేసు వెనక్కి తీసుకోవాలని ఎన్నో బెదిరింపులు,మరెన్నో ఒడి దుడుకులను తట్టుకుని నిలబడటం తో సామాజిక కార్యకర్తలు,మహిళా సంఘాల ఒత్తిడి కు తలొగ్గి వీధి లేక కేసు ను సి.బి.ఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరిపారు.గుజరాత్ రాష్ట్రంలో విచారణ జరపటానికి వీలులేదని మహారాష్ట్రలో విచారణ సాగింది.బొంబాయి ట్రయల్ కోర్టు 11 మంది ముద్దాయిలకు 2008లో యావజ్జీవ కారాగార శిక్షను విధించింది.2017లో బొంబాయి హైకోర్టు వారి శిక్షను ఖరారు చేసింది. 2019లో సుప్రీంకోర్టు బిల్ కిస్ బానోకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించమని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో ముద్దాయిలకు మరణశిక్ష విధించ దగినప్పటికీ దానిని యావజ్జీవ కారాగార శిక్షగా మార్పు చేశారు. నిందితులకు శిక్ష పడిందనే సంతృప్తి చాలా కాలం నిలువ లేక పోయింది. కొన్ని కోర్టు సవరణలను అడ్డం పెట్టుకుని 14 ఏళ్ల శిక్ష కాలం తరువాత వారికి ఉపశమనం అవకాశాన్ని గుజరాత్ ప్రభుత్వం ఇచ్చింది. వాస్తవానికి కేసు విచారణ జరిగిన, శిక్ష విధించిన మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉపశమనం సిఫారసు చేసే వెసులుబాటు ఉన్నది. కానీ, ఆ హక్కును అడ్డం పెట్టుకొని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం సిఫారసు చేయడం తో ఆగస్టు 15, 2022 సంవత్సరం లో 11 మంధి నిందితులకు విడుదల అయ్యే అవకాశం లభించింది. వారిని గుజరాత్ రాష్ట్ర బిజెపి నాయకులు పూల దండలతో అభినందనలతో స్వాగత సత్కారాలు నిర్వహించారు. సంబరాలు చేసుకున్నారు. హత్యలు, మాన భంగాలు చేసిన వారికి ఈ సన్మానాలెంటి అని మేధావి వర్గం విస్తు పోయింది. బేటీ బచావో అనే నినాదం నవ్వుతున్నట్లుగా కనిపించింది. మానవాళి సిగ్గుపడేట్లు జరిగిన ఈ సంఘటనను ప్రశ్నిస్తూ బిల్ కీస్ బానో తిరిగి సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. అంతేగాక సి.పి.ఐ.ఎం. కు చెందిన మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఆజాద్ హింద్ ఫౌజ్ లో పనిచేసిన కెప్టెన్ లక్ష్మీ కుమార్తె, అయిన సుభాషిణి అలీ,లక్నో విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ రూప్ రేఖ వర్మ, అలాగే జర్నలిస్ట్ రేవతి లాల్ ఇంకా ఇటీవల పార్లమెంటు నుండి బహిష్కృతురాలైన మహువ మొయిత్ర లాంటివారు కూడా ఈ కేసులో ప్రజా ప్రయోజనాల వాజ్యాన్ని వేశారు. తనకు లేని అధికారాలను ఉపయోగించుకుని బిల్ కిస్ కేసులో ముద్దాయిలకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం ఇవ్వడాన్ని తప్పు పట్టిన సుప్రీంకోర్టు, న్యాయ మూర్తులైన జస్టిస్ నాగరత్నమ్మ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ల సుప్రీంకోర్టు బెంచ్, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను తప్పు పట్టింది. తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను పూర్తిగా ఖండిస్తూ తీర్పునివ్వడం తో రెండు దశాబ్దాలుగా బిల్కిస్ బానో చేసిన న్యాయ పోరాటం ఒక కొలిక్కి వచ్చింధి. ఈ పోరాటం లో మానవతా వాదులు, న్యాయ మూర్తులు, తోడుగా నిలిచారు.ధైర్యం నింపారు. మానవ మృగాల శిక్ష కు బీజం పడింది. ఇక్కడొక విషయం చెప్పాలి. బిల్కిస్ ఓ వీర వనిత, అలుపెరుగని, సిపాయి.న్యాయం కోసం కంకణం కట్టుకున్న ఓ నాయకురాలు, కళ్లెదుటే తన పిల్లల హత్య ను చూసిన ఓ ఆడ పులి, గాయపడి రోదించిన మాతృమూర్తి, ఇలా ఏ వైపు నుంచి చూసిన బిల్కిస్ సంఘర్షణ కు సలాం చేయాల్సిందే. రెండు దశాబ్దాలు తోడు నిలిచి వెన్నుగా నడిచిన ఆ న్యాయ మూర్తులందరికి జోహార్లు అనాల్సిందే.

## జీవితంలో ఒక్కసారి అయినా అయ్యప్పస్వామి దీక్ష తీసుకోవాలి

**- అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి**



**జ్యోతి నగర్ జనవరి 16 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భక్తిశ్రద్ధలతో అనేక నియమాలతో, ఎంతో నిష్ఠతో నిత్యం స్వామియే శరణమయ్యప్ప అనే మూలమంత్రం స్మరిస్తు అయ్యప్ప మండలకాల దీక్ష ముగించుకుని సోమవారం ఎన్ టి పి సి, టౌన్ షిప్ అయ్యప్పదేవాలయంలో బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ గారి నేతృత్వంలో అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి, గురు స్వాములు క్రిష్ణప్రసాద్, నందం నాగవర్ధన్ రావు లు ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం గాయత్రిమాత దేవాలయం అర్చకులు రాజనరేంద్ర శర్మ, వెంకటేశ్వర ఆలయం పూజారులు వానమామలై రామాచారి, జయేంద్ర సరస్వతిగార్ల ఆశీర్వచనాలు తీసుకుని శబరిమలైయాత్రకి బయలుదేరారు. ఈ సంధర్భంగా అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి మాట్లాడారు. ప్రతిమనిషి జీవితంలో ఒక్కసారి అయినా అయ్యప్పదీక్ష తీసుకుని శభరిమలై వెళ్ళి తలపై ఇరుముడితో పదునెట్టాంబడి ఎక్కి అయ్యప్పస్వామిని దర్శనం చేసుకోవాలి అని అన్నారు. అయ్యప్ప దీక్షముగిసిన కూడ నిరంతరం స్వామివారిని తలుచుకుంటూ ఉండాలి అని అలాగే లోక కల్యానార్థం కోసం మళ్లీ అయ్యప్ప మాలధరించే అవకాశం కల్పించమని కోరినట్లు తెలిపారు. ఇరుముడి సంచిలో ఖచ్చితంగా నెయ్యి నింపిన కొబ్బరికాయని తీసుకువెల్లి ఆనేతితో హరిహర సుతున్ని అభిషేకించి కొబ్బరికాయని మాత్రం సన్నిధానం ఆవరణలో ఉన్న అగ్నిగుండంలోని అగ్నికి ఆహుతి చేస్తారు అనితెలిపారు. శరీరంఅనే కొబ్బరికాయలో తనప్రాణాన్ని నెయ్యిగా పోసి స్వామివారికి అర్పన చేస్తారు అని అన్నారు.

కొబ్బరికాయ పైన ఉండే మూడు కన్నులు శివుని నేత్రాలుగా, కొబ్బరికాయ చుట్టూ ఉండే నిలువు చారలు విష్ణు నామాలుగా భావిస్తారు అని కొబ్బరికాయలో నెయ్యి పోయడమంటే సాక్షాత్ అయ్యప్పను అభిషేకించటం అనేది ఇక్కడ భక్తుల విశ్వాసం అని అలాగే భగవంతుని రూపాన్ని ధారణ చేసిన భావనలో ఉంటారు అని తెలిపారు .

అప్పటివరకూ భగవంతుని రూపమై ,ఆభగవంతుని సన్నిధికి చేరేందుకు చేయూతనిచ్చిన ఆ శరీరంపైన అభిమానాన్ని వదిలేసి, దానిని కొబ్బరి కాయ రూపంలో అగ్నికి ఆహుతి చేస్తారు అని దానిలోని పరమార్థాన్ని తెలిపారు.

యాత్రకు బయలుదేరె ముందు తనఇంటిని సురక్షితంగా కాపాడమని గ్రామదేవతని కోరి యాత్రకు బయలుదేరినట్లు తెలిపారు. అయ్యప్పలు ఇంటి ముందర కొబ్బరికాయ కొట్టి ప్రార్ధించగానే, తన పరివార గణములోని ఒక గణమును ఇంటి రక్షణ కోసం ఆదేవత కేటాయిస్తుంది అనేది ఒక నమ్మకం అని తెలిపారు. శబరియాత్ర నుండి తిరిగి వచ్చాక, అయ్యప్పలు ఇంటి గుమ్మానికి కొబ్బరికాయ కొట్టి, ఆశక్తిని పంపిన గ్రామ దేవతకి నమస్కారం చేసి కృత్ఞతలు చెప్పుకొని గృహప్రవేశం చేయాలి అని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి అన్నారు.

# నిజరూప దర్శనంలో వీరభద్రుడు





- మకర సంక్రాంతి పర్వదినాన భక్తులకు దర్శనం
- స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అర్చకులు
- కొత్తకొండకు పోటెత్తిన భక్తజనం

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):** మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రుని సన్నిధి భక్తులతో కిక్కిరిసిపోయింది. కోరమీసాలు సమర్పిస్తే కోరిన కోరికలు తీర్చే దేవుడు శ్రీ వీరభద్రస్వామి. దాంతో స్వామిని నిజరూపం లో దర్శించుకునే భాగ్యం భక్తులకు సంక్రాంతి పర్వదినంలో మాత్రమే దక్కుతుంది. స్వామివారికి ఎలాంటి ఆభరణాలు, అలంకారాలు లేకుండా స్వామి నిరాడంబర స్వరూపంతో దర్శనం ఇస్తారు. ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, రసాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. ఉత్తరాయణ పుణ్యకాలాల్లో స్వామివారి దర్శించుకుంటే భక్తులకు సమస్త పీడల నుండి విముక్తి కలగడమే కాక భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అత్యంత ప్రీతికరమైన గుమ్మడికాయలు, కోర మీసాలు సమర్పించి, కోడెలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, అత్యవసర సేవలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ముల్కనూర్ వైద్యాధికారి రాజశేఖర్ తెలిపారు. ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా ఆలయ పరిసరాలను పర్యవేక్షిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.

# సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త కాంతిని నింపాలి





- రైతులను కంటికి రెప్పలా కాపాడిన ఘనత మాజీ సిఎం కేసీఆర్ ది.
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ.
- రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త కాంతిని నింపాలనీ,తెలంగాణ రైతంగాన్ని కంటికి రెప్పలా కాపాడిన ఘనత తోలి సిఎం కేసీఆర్ దని రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తలో కైట్ ఫెస్టవల్ నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుకంటి గాలిపటాలు ఎగురవేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయలను మాజీ సిఎం కేసీఆర్ పాలనలో కాపాడబడ్డయని అన్నారు.కేసీఆర్ తెలంగాణ రైతంగాం కళ్లల్లో అనందం నింపేందుకు రైతుబంధు పధకాన్ని ప్రవేశపెట్టారని,కానీ ఈ ప్రభుత్వం రైతులకు రైతు బంధు పెట్టుబడి సహాయం అందించడం లేదని రైతంగాం ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎద్దు ఎడ్చిన ఎవుసం... రైతు ఎడ్చిన రాజ్యం ముందుకు సాగదన్నారు.రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరకి ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు శ్రీనివాస్,సాగంటి శంకర్,కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ,బీ.ఆర్.ఎస్ నాయకులు జహిద్ పాషా,బోడ్డు రవీందర్,రామమూర్తి,దేవరాజ్, నూతి తిరుపతి,అచ్చే వేణు,కౌటం బాబు,చెలకలపల్లి శ్రీనివాస్,తోకల రమేష్,చల్లా రవీందర్ రెడ్డి,మెహిద్ సన్ని,అల్లం అయులయ్య,పోలాడి శ్రీనివాసరావు, బెంద్రె నాగభూషణం,కోడి రామకృష్ణ,ఇరుగురాళ్ల శ్రావన్,సత్తార్ ఖాన్,సందిప్,స్వప్న,సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# దళిత బంధు సాధన సమితి మండల అధ్యక్షులుగా గద్దల శంకర్

**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) జనవరి 16 అక్షరం న్యూస్:** రామగిరి మండలం లోని స్థానిక శ్రీ సాయిబాబా కోదండ రామాలయం ఆవరణంలో మంగళవారం కమాన్పూర్, మంథని, రామగిరి, ముత్తారం మంథని, పాలకుర్తి, మండలాలకు సంబంధించిన దళిత బంధు లబ్ధిదారుల సమావేశం ముఖ్యఅతిథిగా దళిత బంధు సాధన సమితి జిల్లా నాయకులు కర్నూలు శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించి రామగిరి మండల దళిత బంధు సాధన సమితి మండల అధ్యక్షుడిగా గద్దల శంకర్ ని ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని దళిత బంధు లబ్ధిదారులలో స్ఫూర్తిని నింపి ఏకగ్రీవంగా కమిటీని ఎన్ను కొని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా మనం చేయాల్సిన ప్రణాళికలు వివరించడం జరిగిందని జిల్లా నాయకులు తెలిపారు.. జరిగింది. ఈ కమిటీ రామగిరి మండల ఉపాధ్యక్షుడిగా సుందిళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కట్ట శీను, కార్యదర్శి మెట్టు కిష్టయ్య, కోశాధికారిక బూడిద సమ్మయ్య, ప్రచార కార్యదర్శి బెజ్జాల తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా ఇల్లందుల సంజీవ్ రామిళ్ళ సునీల్ కన్నూరి మహేందర్ వడ్లకొండ రవికుమార్, గుడిసెల ఓదెలు కాదశి రమేష్, జనగామ శ్రీనివాస్, రామగిరి శంకర్, కన్నం స్వామి మరియు కార్యక్రమంలో డివిజనల్ నాయకులు ఊట్ల శ్రీనివాస్ పొన్నగంటి రాజనర్సు గడ్డం మారుతి ఆర్లస్వామి కె చంద్రశేఖర్ ఇంకా జిల్లా నాయకులు డివిజన్ నాయకులు మండల నాయకులు పాల్గొని ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# సంక్రాంతి పండగ సందర్బంగా తుర్కపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-16(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కాశోల్లా పద్మ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని గ్రామ యువకులకు క్రీడలు నిర్వహించారు .రెండు రోజులుగా జరుగుతున్న క్రీడాల్లో వినయ్ జుట్టు పై జవ్వాజి బాలకృష్ణ జుట్టు గెలిపొందారు. కాగా నరేష్ జుట్టు,అంజన్ జుట్టు తలపడగా అందులో అంజన్ కుమార్ జుట్టు గెలిపొందారు.కాగా ఫైనల్ మ్యాచ్ లో బాలకృష్ణ జుట్టు, అంజన్ జట్టు తలపడగా బాలకృష్ణ జట్టు పై ఫైనల్ మ్యాచ్ లో అంజన్ కుమార్ జట్టు విజేతగా నిలిచారు ఈ సందర్భంగా.ఇరు జట్ల కెప్టెన్లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు సర్పంచ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. సర్పంచ్ కు గ్రామ యువత ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



## ఐపిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..!





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపీఎఫ్) పెద్దపల్లి జిల్లా సమావేశం మంగళవారం గోదావరిఖని లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ గౌతమి నగర్ లో నిర్వహించారు.సుమారు 120 మంది సభ్యులు గల పాస్టర్స్ సభ్యులతో ఉత్కంఠ భరితంగా జరిగిన నూతన కార్యవర్గం-2024 అధ్యక్షులు-పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు-పాస్టర్ బి.రవిపాల్, ప్రధాన కార్యదర్శి-పాస్టర్ పి.డిలైట్, ఉప కార్యదర్శి- పాస్టర్ జె.ప్రహర్షి,కోశాధికారి-పాస్టర్ కే.సాల్మన్ రాజ్, ఉప కోశాధికారి-పాస్టర్ డి.గాబ్రియల్,కార్యనిర్వాహక సభ్యులు:పాస్టర్ పి.ప్రసన్నకుమార్,పాస్టర్ ఏ.రవివర్మ, పాస్టర్ ఈ.థామస్,పాస్టర్ కే.చందర్ పాల్,పాస్టర్ అర్. డానియల్ లను ఎన్నుకున్నారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి...

**- పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 16:** రాబోయే వేసవి దృష్ట్యా ముందస్తుగా మంచినీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా చూడాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఏటిగడ్డ తండా వద్ద గల ఫిల్టర్ బెడ్ ను చైర్మన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ లో వాటర్ స్టోరేజ్, మోటార్ల పనితీరు ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. లికేజీలు లేకుండా చూసుకోవాలని నీటి సరఫరా కు ఆటంకం ఏర్పడకుండా రానున్న వేసవి కాలం దృష్ట్యా ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.వారి వెంట %ఇజు% ఉపేందర్, 13వవార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, %గూజు% సురేష్ , నీటి సరఫరా సిబ్బంది ఉన్నారు.

## నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 16:** వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని గాయత్రి గుట్ట వద్ద నిర్మిస్తున్న మిషన్ భగీరథ 1500 కె.ఎల్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను చైర్మన్ పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచనలు చేశారు .

చైర్మన్ వెంట DE ఉపేందర్ , 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న , %గూజు% సురేష్ , మిషన్ భగీరథ ఇంజనీర్లు రాజేష్, కృష్ణ, నీటి సరఫరా సిబ్బంది రాంచంద్రు, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-16(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రం లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు భావి భారత ప్రధాని బెహేన్జీ కుమారి మాయావతి జన్మదిన శుభ సందర్భంగా ముస్తా బాద్ మండల కమిటీ సభ్యులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సూడిది నవీన్ మాట్లాడుతూ బీసీ ఎస్సి ఎస్టీ అగ్ర కులల పేదల పక్షాన తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానియురాలు అని అన్నారు. మాయావతి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటు పడ్డారని అని లక్షల మంది పేదలకు ఇళ్లు, లక్షల ఎకరాల భూములు పంచారని అన్నారు. పరిపాలన లో ఉత్తరప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన విషయం గుర్తు చేశారు అలాంటి ఉక్కు మహిళా ఈ దేశానికి ప్రధానమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని దేశంలో ఉన్న పేదరికం పోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెక్కపెల్లి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు జోగేల్లి శ్రీనివాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## గౌరెడ్డిపేట గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్ జనవరి 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలో గ్రామపంచాయతీ 29 లక్షల నిధులు, ఎస్ డి ఎఫ్ 8 లక్షల నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని పలు సిసి రోడ్లకు మరియు డ్రైనేజీలకు గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, కొమ్ము కరుణాకర్, కొమ్ము అభిలాష, జాగెడ్డి సాగర్, కోట రేణుక, పోల్సాని మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాజేందర్, నూగిళ్ళ మల్లయ్య, భుతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నల్లాల ఓదెలు, బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సందర్బంగా రాంలక్ష్మన్ పల్లి గ్రామంలో వాలిబాల్ టోర్నమెంట్



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జనవరి-16(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలోమొదటి స్థానంలో, వెంకటేష్ టీమ్ నిలువుగా విజేతలకు సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి రు, 2016 రూపాయలు బహుమతి, అందచేశారు,రెండవ స్థానంలో టీమ్ విజేతలు యినా అక్షయ్ టీమ్ కు ఉప సర్పంచ్ గూడ రాజు రు,1016 రూపాయల బహుమతి అందచేసారు వాలిబాల్ దాత గా గూడ శ్రీనివాస్ ను అభినందించారు . అనంతరం సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రోత్సాహానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహించడం ద్వారా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా నిరోధించవచ్చన్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం గ్రామ శాఖ అధ్యక్షుడు రామ లక్ష్మణ పల్లె క్రీడాకారులు యువకలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు మాటలు....అసత్యపు ప్రచారాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 16 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కూలగోడతాడు అని బండి సంజయ్ అన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వాలను పడగొట్టే చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి లేదని ఆలాంటి చరిత్ర బీజేపీ పార్టీకే ఉందని మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్ లో జరిగిన ఎన్నికలే దీనికి ఉదాహరణ అని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీనీ పడగొట్టాలని బీజేపీ నాయకులు చూస్తున్నారని అన్నారు. బండి సంజయ్ మాట్లాడాల్సింది ప్రభుత్వాన్ని పడగొట్టమో కేసిఆర్ ని తిట్టడం కాదని దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించాలని, కానీ అది పక్కన పెట్టి కేసీఆర్ ని విమర్శిస్తున్నావంటే కేసిఆర్ అంటే భయం ఇంకా పోనట్టన్నదని అన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థులమని చెప్పుకునే బీజేపి నాయకులు శాసన సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని అయినా సిగ్గేలేదని, ఓడిపోయి పార్టీ ప్రక్షాళన చేయడం బదులు బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నాడని అన్నారు. ఇప్పటి వరకు నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండగా బోయినపల్లి వినోద్ కమార్ 5 సంవత్సరాలు బండి సంజయ్ 5 సంవత్సరాలు ఎంపీగా పని చేశారని ఈ ఇద్దరిలో ఎవరి ద్వారా కరీంనగర్ అభివృద్ధి చెందిందని చర్చ పెడితే తెలుస్తుందని, నేషనల్ హైవే అథారిటీ 563, ఆర్ఓబి రైల్వే లైన్ బోయినిపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడే నిధులు వచ్చాయని, బండి సంజయ్ ఎంపీగా గెలిచి కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాడు తప్ప కరీంనగర్ కు చేసిందేమీ లేదని అన్నారు. కర్ణాటకలో సుమారు 40 మంది ఖర్ సేవకులపై 30 ఏళ్ళ క్రితం ఉన్న పాత కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం తిరగేస్తే స్పందించని బండి సంజయ్ రామ మందిరాన్ని తానే కట్టించినట్టు ప్రవర్తిస్తున్నాడని, క్రిందటి సారి ఎన్నికల్లో ప్రజల సింపతితో ఎంపీగా గెలిచాడని రానున్న ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా గెలవడం ఖాయమని దీమా వ్యక్తం చేస్తూ, కేసీఆర్ పై కానీ తమ పార్టీ పై గాని చిల్లర మాటలు మాట్లాడితే సహించమని బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జివి రామకృష్ణ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సంఘం పదవికి అధ్యక్ష పదవికి నామినేషన్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 16 అక్షరం న్యూస్:** ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ అధికారుల సంఘం (సీఎంఓఏ) అధ్యక్ష పదవికి ఆర్జీ-3 ఎస్.ఓ. టూ జీఎం గుంజపడుగు రఘుపతి మంగళవారం నామినేషన్ వేశారు. సింగరేణిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా,ఈయన తన నామినేషన్ పత్రాన్ని జీఎం నరేంద్ర సుధాకర్ రావు కు అందించారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్, ఐఈడీ డీజీఎం కాలేపు చంద్రశేఖర్, ఆర్జీ-3 సర్వే డీజీఎం జైలుబుద్దీన్,సీహెచ్ పీ డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు ఉన్నారు.



# కోరమీసాల స్వామిని దర్శించుకున్న ప్రముఖులు





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 16 (అక్షరం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మకర సంక్రాంతి పర్వదినము పురస్కరించుకొని విశేషమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత నవరసాభిషేకం, బిల్వార్చన రుద్ర పారాయణ పూజలు నిర్వహించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, స్టేషన్ ఘన్పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, వరంగల్ సి పి అంబర్ కిషోర్ ఝా,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్, బిజెపి నాయకులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, బిజెపి నేత జన్నపురెడ్డి సురేందర్, కాంగ్రెస్ నాయకులు వోడితెల ప్రణవ్, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించి మొక్కులు సమర్పించారు.

మకర సంక్రాంతి పండుగ కావడంతో భక్తులు కొత్తకొండకు పోటెత్తారు. క్యూలైన్లో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. కాగా మండలంలోని కొత్తపల్లి గ్రామం నుండి 75 రథాలు కొత్తకొండకు చేరుకున్నాయి.

వీరన్న బ్రహ్మోత్సవాల్లో కొత్తపల్లి గ్రామ రథాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఎడ్ల బండ్ల రథాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకున్నారు. కాగా వేలేరు కు చెందిన యాదవ కులస్తులు మేకల బండ్ల తో ఆలయం చుట్టూ తిరిగి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు స్వగ్రామమైన వంగర గ్రామంలో వీరభద్రస్వామి రథయాత్రను పీవీ మదన్మోహన్ ప్రారంభించారు.

# రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కెమికల్ రీఏజెంట్స్ కోనుగోలు పై విచారణ జరపాలి






**- టెండర్ లేకుండ ముఖ్య అధికారి కనుసన్నల్లో 30లక్షల మెడికల్ రీఏజెంట్స్ కోనుగోలు.**

**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ల్యాబ్ లో ఉపయోగించే కెమికల్ రిఏజెంట్ల కొనుగోలుపై విచారణ జరపాలని అఖిల భారత యువజన (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆనంతరం మాట్లాడుతు ఆసుపత్రి ల్యాబ్ లో వాడే కెమికల్ రిఏజెంట్ల ను మెడికల్ కళాశాల ముఖ్య అధికారి కొంతమంది మెడికల్ కళాశాల ప్రొఫెసర్లతో కలిసి 30 లక్షల రూపాయల కెమికల్స్ కొనుగోలు చేశారని,ఆ కొనుగోలులో అవకతవకలు జరిగాయని సూర్య ఆరోపించారు. 30లక్షల విలువచేసే కెమికల్స్ కొనుగోలుకు టెండర్ పిలవాల్సి ఉండగా ఎలాంటి టెండర్ లేకుండా కొంతమంది ప్రొఫెసర్లు వ్యతిరేకించిన తనకు అనుకూలంగా ఉన్న ప్రొఫెసర్ల చేత సంతకాలు తీసుకొని ఈ కొనుగోలు పూర్తి చేయడం వెనక కచ్చితంగా అవినీతి జరిగిందని పూర్తిస్థాయిలో దీనిపై విచారణ చేస్తే లోపాలు బయటపడతాయని ఆయన అన్నారు. నిబంధనలను అతిక్రమించి అవినీతిని కి పాల్పడడం కాక ఈ వివరాలను ఆన్లైన్ లో ఎంటర్ చెయ్యాలని ఒక ఉద్యోగిని ఇబ్బంది పెడితే అతను అనారోగ్యానికి గురై లీవ్ లో ఉన్నాడనీ అన్నారు కెమికల్ రిఏజెంట్ల కొనుగోలుకు సంబంధించిన ఆర్డర్ కాపీలు మరియు కొనుగోలుకు నిర్ణయం తీసుకున్న మినిట్ బుక్ పూర్తి వివరాలు బహిరంగపరచాలని మెడికల్ కళాశాల ఉన్నతాధికారులను సూర్య డిమాండ్ చేశారు .గత సంవత్సర కాలంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషంట్ల సంఖ్య వారికి జరిగిన లాబ్ టెస్ట్ ల సంఖ్యతో పాటు గత సంవత్సరం వాడిన రిఏజెంట్ల పై ఒక శ్వేత పత్రం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కోరారు. ఈ అవినీతి పై ఏఐవైఎఫ్ గా జిల్లా కలెక్టర్,డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను కలుస్తాం అని అన్నారు. వారు స్పందించి ఈ కొనుగోలు పై పూర్తి విచారణా జరుపాలని సూర్య కోరారు

# ముత్తూట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జనవరి 16 :** మండల కేంద్రంలోని ఆర్ వి ఎస్ కాంప్లెక్స్ వద్ద మంగళవారం ముత్తూట్ మనీ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ను రీజినల్ మేనేజర్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి వాస్తవ్యులు డాక్టర్ రామిని విద్యాసాగర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ముత్తూట్ మనీ లిమిటెడ్ 130 ఏళ్ల చరిత్ర కల్గి భారత దేశంలో ఐదువేల బ్రాంచ్లను నెలకొల్పి మూడు వేల కోట్ల టర్నోవర్తో దిగ్విజయంగా నడుస్తున్నాయని తెలిపారు. కొత్తగా రఘునాథపల్లి మండల ప్రజల సౌకర్యం కొరకు బ్రాంచ్ ను ఇక్కడ నెలకొల్పినట్టు ఆయన తెలిపారు. ఈ బ్రాంచ్ లో 1రూపాయి అతి తక్కువ వడ్డీకే బంగారం ఋణం ఇవ్వనున్నట్టు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 798900 6703 ,8639447482 నంబర్లలో సంప్రదించాలని అయన కోరారు. సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, ఎంపీటీసీ పెర్నె ఉష రవి, వెల్ది సర్పంచ్ కొయ్యాడ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ కొంరెల్లి,ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు,సిబ్బంది యాకస్వామి,అరుణ్,మహేష్, సతీష్ ఉన్నారు.

# పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మామిడి రాజేష్ నియామకం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 16/అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గారామగుండం నియోజకవర్గం గోదావరిఖని కి చెందిన మామిడి రాజేష్ నియమితులయ్యారు. 1993లో బీజేపీలోచేరిక అనంతరం గోదావరిఖని లోని హనుమాన్ నగర్ కు1993 నుండి 1995 వరకు బీజేపీ అధ్యక్షునిగా 95నుండి97వరకు యువమోర్చా రామగుండం నోటిఫైడ్ ఏరియా కార్యదర్శిగా 97నుండి 2000 వరకు రామగుండం మున్సిపల్ ఏరియా యువమోర్చా ఉపాధ్యక్షులుగా 2000 ల సంవత్సరం నుండి 2002 వరకు యువమోర్చా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా 2002 నుండి 2003 వరకు రామగుండం మున్సిపల్ శాఖ బీజేపీ కార్యదర్శిగా 2003 నుండి 2007వరకు రామగుండం మున్సిపల్ బీజేపీ ఉపాధ్యక్షుడుగా 2007 నుండి 2013 వరకు రెండు పర్యాయాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యవర్గసభ్యులు గా కొనసాగారు. 2013 నుండి 2020 వరకు రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ శాఖ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు చేయడం జరిగింది 2004లోజరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా2014 లో జరిగిన మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా పోటీ చేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాలు గా రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు భారత ప్రధాని చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు వివిధ కమిటీలకు రామగుండం నియోజకవర్గం కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తు మొన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర 2023 శాసనసభ ఎన్నికలకు రామగుండం నియోజకవర్గం బీజేపీ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీకి సహా ఇంచార్గ్ గా వ్యవహరించారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి,బీజేపీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ కి,దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్.కుమార్ కి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్,శిలారపు పర్వతాలు కి రాజేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609